# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/-
   (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి.
   అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/-
   పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది.
5. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా
   పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.


మా అడ్రస్: ఎడిటర్,

**మెహెర్‌బాబా,**

**గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్,**

**యాప్రాల్, ప్లాట్ నెం.32,**

**జె.జె. నగర్ కాలనీ,**

**సికింద్రాబాద్-500 087**

**ఫోన్: 99595-53218**



Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D.Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2009-2011, **Dt.07-01-2009**


# మెహెర్‌బాబా


**అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక**

సంపుటి :11 సంచిక: 6 హైదరాబాద్ నవంబరు 2011 పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-**




# 43వ అవతారుని అమరతిథి

అవతార్ మెహెర్‌బాబా 43వ అమరతిథి 2012 జనవరి 31, మంగళవారం జరుగుతుందని బాబా ట్రస్టు ఒక ప్రకటనలో తెలియజేసింది. ఇందుకుగాను జనవరి 30, సోమవారం 8 గంటల నుండి ఫిబ్రవరి ఒకటో తేది 12 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ట్రస్టువారు పేర్కొన్నారు.

మెహెర్‌బాబా సమాధి ప్రాంగణంలో జనవరి 31, మధ్యాహ్నం 12 నుండి 12.15 వరకు మౌనం పాటించడమౌతుంది. కాబట్టి మెహెరాబాద్‌కు విచ్చేసిన వారందరూ ఆ పవిత్ర సమయంలో తప్పక మౌనం పాటించవలెనని ట్రస్టు చైర్మన్ శ్రీ భావూ కల్చూరీ ఒక ప్రకటనలో కోరారు. అమరతిథికి మెహెరాబాద్‌లోని కార్యక్రమాలలో పాల్గొనలేనివారు కూడా వారెక్కడున్నా జనవరి 31 మ. 12 నుండి 12.15 వరకూ మౌనం పాటించవలెనని, ఆ సమయంలోనే 1969 జనవరి 31న మెహెర్‌బాబా భౌతిక దేహాన్ని మెహెరాబాద్‌లో బాబా 1920 దశకంలోనే నిర్మించుకున్న సమాధిలో వుంచారని గమనించాలి.

అమరతిథికి విచ్చేసే దూర ప్రాంతీయుల కోసం ట్రస్టువారు బస ఏర్పాట్లు దిగువ మెహెరాబాద్‌లో చేశారని, ఇందుకు గాను ప్రతి ఒక్కరికి రూ. 50/- చొప్పున (7 సంత్సరములలోపు పిల్లలకి అవసరం లేదు) నగదును మని ఆర్డరు లేదా బ్యాంకు డ్రాఫ్ట్ ద్వారా 2012 ఫిబ్రవరి 7 లోగా ఈ క్రింది అడ్రస్సుకు పంపవలెనని బాబా ట్రస్టు ఒక ప్రకటనలో కోరారు. **అడ్రస్సు: Amartithi Donations, Avatar Meherbaba PPC Trust, Post Box No. 31, Kings Road, AHMEDNAGAR- 414 001, Maharastra State** పంపవలెను. **M.O** ఫారంపై అమరతిథి డొనేషన్ అని, స్త్రీ, పురుషులు ఎంతమంది అని వివరంగా వ్రాసి పంపవలెను.

దిగువ మెహెరాబాద్‌లో పరుపులు కోరువారు ఈ క్రింది అడ్రస్సుకు ప్రతి ఒక్కరికి రూ. 50/- చొప్పున ఈ క్రింది అడ్రస్సుకు పంపవలెను. **Smt Usha Ashok Seth, Bunglow No. 93, Ushakaal, Anand Nagar, Gulmohar Road, AHMEDNAGAR - 414 003.**

అహ్మద్‌నగర్ రైలు, బస్టాండ్‌ల నుండి జనవరి 30, 31 తేదీలలో మెహెరాబాద్ వరకూ ఆర్‌టిసి వారి బస్సు సౌకర్యం ఉంటుంది. అలాగే, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనగోరువారు **ఈ క్రింది అడ్రస్సుకు తమ వివరాలు 2011 డిశంబరు 31లోగా పంపవల్సిందిగా కోరారు. Mehernath B. Kalchuri, Trustee, Avatar Meher Baba PPC trust, Post bag No. 31, Kings Road, AHMEDNAGAR - 414 001, Maharastra State.**





## మెహెర్‌బాబా సందేశం

**నిజమైన ధైర్యసాహసాలంటే కోపాన్ని జయించడమే**

**To conquer anger is true courage.**


**గౌరవ సంపాదకులు**

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

**krishnanandm@yahoo.com**

**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**

**దశిక ప్రసాదరావు**

040-65699611

040-64542370


## లోపలి పేజీలలో...


| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | ప్లీడర్ | 6-10 |
| 3. | కొత్వాల్ సాబ్ | 11-15 |
| 4 | జూబ్లీ బాబా సెంటర్ | 16-17 |
| 5. | ఆంధ్రా గెస్ట్ హౌస్ | 18-19 |
| 6. | లార్డ్ మెహెర్ | 20-25 |
| 7. | ఖోజాగూడ | 26-28 |
| 8. | భాస్కరరాజు | 29-35 |
| 9. | బాటసారులు | 36-37 |
| 10. | ప్రార్థనలు | 38-39 |



**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,

మెహెర్‌బాబా,

గోదావరి గార్డెన్స్, యాప్రాల్,

ప్లాట్ నెం. 32,

జె.జె. నగర్‌కాలనీ ,

సికింద్రాబాద్-500 087

ఫోన్: 99595-53218


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# యాప్రాల్‌లో ఏకాహం

**2012, ఫిబ్రవరి 12, ఆదివారం, ఉ. 5 గంటల నుండి సా. 5 గంటల వరకూ** సికింద్రాబాద్‌లోని యాప్రాల్‌లో శ్రీ మల్లాది కృష్ణానంద్ గృహంలో 2012, ఫిబ్రవరి 12, ఆదివారం, ఉ. 5 గంటల నుండి సా. 5 గంటల వరకూ మెహెర్‌బాబా ఏకాహం ఏర్పాటు చేశారు. బాబా ప్రేమికులందరూ ఈ అరుదైన కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా కోరుతున్నారు. మరిన్ని వివరాలకు మొబైల్ – **995 955 3218** సంప్రదించగలరు.

# మెహెరాబాద్‌లో వృద్ధాశ్రమం

మెహెరాబాద్‌లో బాబా ప్రేమికులు, వయస్సు రీత్యా పెద్దవారికి వీలుగా ఓ వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని కొందరు బాబా ప్రేమికులు భావిస్తున్నారు. ఇందుకు బాబా ట్రస్టువారిని సుమారు నాలుగైదు ఎకరాల భూమిని ఉచితంగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మెహెరాబాద్‌లో బాబా సమాధికి దగ్గరగా వుండి ప్రతి రోజూ బాబాను దర్శించుకోవాలనుకునే వారికి ఇదొక అందివచ్చిన అవకాశం కాగలదు. ఈ విషయమై బాబా ప్రేమికులు తమ అభిప్రాయాలను ఒక పోస్టుకార్డుపై రాసి కేరాఫ్ మెహెర్‌బాబా పత్రిక అడ్రస్సుకు పంపవల్సిందిగా విజ్ఞప్తి. ఈ ఆశ్రమ ఏర్పాటు పాఠకుల స్పందనపై ఆధారపడివుంటుందని గమనించగలరు. **– ఎడిటర్.**

# మెహెరస్థాన్ – పసిడి పండుగ

## 2012 ఫిబ్రవరి 28 నుండి 2013 ఫిబ్రవరి 28 వరకూ..

కొవ్వూరులోని మెహెరస్థాన్ స్వర్ణోత్సవాలను 2012 ఫిబ్రవరి 28 నుండి ప్రారంభించి 2013 ఫిబ్రవరి 28 వరకూ పలు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించినట్లు అవతార్ మెహెర్‌బాబా ఆంధ్రా సెంటర్ ప్రధాన కార్యదర్శి, శ్రీ ప్రసాద రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రత్యేక సమావేశం –**

**కాగా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 2011 డిశంబరు 11న మధ్యాహ్నం 2 గంటల నుండి మెహెర్‌స్థాన్‌లో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసినట్లు, ఈ సమావేశానికి తెలుగునాట గల అన్ని బాబా సెంటర్ల అధ్యక్షులు, కార్యదర్శులు తప్పక హాజరుకావల్సిందిగా ఆయన కోరారు.** అలాగే మెహెరస్థాన్‌లో డిశంబరు 11 ఆదివారం ఉ. 9 నుండి ఒంటి గంట వరకూ స్థానిక యువత ఆధ్వర్యంలో బాబా సహవాస్ ఏర్పాటుచేసినట్లు శ్రీ రాజు తెలిపారు.





# సంపాదకీయం సూచన

అవతార్ మెహెర్‌బాబా ఈ అవతారకాలంలో యావత్తు మానవాళి కోసం ప్రధానంగా రెండు గ్రంధాలు అందించారు. అవి 1. భగవద్వచనం (God Speaks) 2. మెహెర్‌బాబా ప్రవచనములు (Discourses) మెహెర్‌బాబా భగవద్వచనం గ్రంథంలో స్పృశించిన అనేక సృష్టిరహస్యాలు గత అవతారకాలాలలో ఎక్కడా చెప్పలేదు. మానవ జీవిత లక్ష్యం గురించి భగవద్వచనంలో మెహెర్‌బాబా చాలా స్పష్టంగా పేర్కొన్నారు. అదే మాదిరిగా మెహెర్‌బాబా ప్రవచనములు **(Meherbaba Discourses)** గంథంలో కూడా అనేక సున్నిత అంశాలపై మెహెర్‌బాబా ఎంతో స్పష్టమైన వివరణ ఇచ్చారు.

ఈ రెండు గ్రంధాలు బాబా ప్రేమికులందరూ ఆసాంతం చదివి తీరాలి. దాదాపుగా బాబా ప్రేమికులందరి ఇళ్ళలో ఈ రెండు గ్రంధాలు వున్నా అలమారాల్లో అలంకరణ ప్రాయంగా ఉంటున్నాయన్నది నిజం.

ఇటీవల నవంబరు 13న పాశ్చాత్య బాబా ప్రేమికుడు, మెహెరాబాద్‌లో స్థిరపడిన వార్డ్ పార్క్స్ హైదరాబాద్ జూబ్లీహిల్స్ సెంటర్ రజతోత్సవ వేడుకలలో God Speaks గ్రంథం విశిష్టతపై విశేష ప్రసంగం చేశారు. వార్డ్ పార్క్స్ తన ప్రసంగం ప్రారంభించడానికి పూర్వం వందలాది ప్రేమికులను ఉద్దేశించి భగవద్వచనం గ్రంథం చదివినవారు చేతులెత్తమన్నాడు. ఆయన ఒకప్పుడు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ కదా! కొన్ని వందలమంది బాబా ప్రేమికుల నడుమ వ్రేళ్ళపై లెక్కించేలాగా ఓ పదిమంది మాత్రం తాము చదివినట్లు సూచించారు.

ఇది తగదు.

ఈ విషయంలో వార్డ్ పార్క్స్ రెండు చక్కని సూచనలు చేశారు.

1. భగవద్వచనం గ్రంధాన్ని కనీసం మూడుసార్లు అర్థమయినా కాకున్నా చదవమన్నారు.
2. ఈ గ్రంధాన్ని ఒంటరిగా కంటే, కొంతమందితో కలిసి చదివే ప్రయత్నం చేయమన్నారు.

1950వ దశకంలోనే మెహెర్‌బాబా ఈ రెండు సూచనలు చాలా స్పష్టంగా చేశారు. నేటికీ అదే సూచనలను వల్లెవేసుకోవడం శోచనీయం.

ఈ నెల నుండి 2012 ఫిబ్రవరి 25 దాకా తెలుగునాట గల అన్ని బాబా సెంటర్లలో అవతార్ మెహెర్‌బాబా జన్మదినోత్సవ వేడులకు జరుపుకుంటున్నాం. ఈ వేడుకలు ముగిసేలోగా, ప్రతి సెంటర్లో బాబా వారందించిన ఈ గ్రంధాలు కొంత నిర్ణీత సమయంలో పఠించాలనుకోవడం ముదావహం. వారంలో ఓరోజున ఈ గ్రంధ పఠనం కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించాలనుకోవడం బహుదా హర్షణీయం.

భగవదన్వేషకుని యధార్థ జీవితగాథ

# ప్లీడర్

**ఆంగ్ల సంకలనం: అన్నా ఖండాలే, మెహెరాబాద్**
**తెలుగు సేత: జి. మోహన్‌రావు, విశాఖపట్నం**



దాంతో ప్లీడర్ పరిస్థితి ఎలా వున్నా అతడ్ని ఉన్నఫళంగా మెహెరాబాద్‌కు తీసుకురమ్మనమని మేర్వాన్ తండ్రి సరోష్ ఇరానీని బాబా ఆదేశించారు.

పలువురు బాబా ప్రేమికుల సహాయంతో ప్లీడర్‌ను రైల్లో అహ్మద్‌నగర్ దాకా తీసుకొచ్చి, అక్కడ నుంచి అంబులెన్స్‌లో మెహెరాజాద్‌కు తీసుకెళ్ళారు.

ప్లీడర్ ఆరోగ్య పరిస్థితి రైల్లో బాగా క్షీణించింది.

చేతిలో నాడి కొట్టుకోవటం కొద్దిసేపు ఆగినట్లైంది.

ఏదిఏమైనప్పటికీ అహ్మద్‌నగర్‌కు చేరుకునేలోగా ప్లీడర్ శ్వాసక్రియ యధాతథంగా వుండింది.

1960 ఫిబ్రవరి 19న ఉదయం 10:30 కల్లా ప్లీడర్‌ను మెహెరాజాద్‌కు తీసుకెళ్ళారు. అక్కడ అతడిని ఓ ప్రత్యేక గదిలో వుంచారు.

డా॥ గోహెర్ పరీక్షలు చేసింది. ప్లీడర్‌తో వచ్చిన బాబా ప్రేమికులతో బాబా మాట్లాడుతూ... నా ఇచ్ఛ ప్రకారమే అతను బాధ అనుభవిస్తున్నాడు. అది అంతా కూడా అతని మంచి కోసమే జరుగుతోంది. మీరందరూ అతని బాగు కోరుతూ పుంఖాను పుంఖాలుగా ఉత్తరాలు రాశారు. అనేక టెలిగ్రాంలు ఇచ్చారు. మీకు తెలుసా?

ప్లీడర్‌ని కొంతకాలం నాతోపాటు మెహెరాజాద్‌లో వుండమన్నాను. ఆ మేరకు వాగ్దానం చేయమన్నాను కానీ అతను వెళ్ళిపోయాడు. ఇప్పుడా వాగ్దానం నెరవేరిందని, బాబా అన్నారు.

అతని చిరకాల వాంఛను, నా వాగ్దానాన్ని నేను తప్పక నెరవేరుస్తానని బాబా





అన్నారు. అంతలో బాబా అలోబాను పిలిచి హాఫీజ్ పద్యం ఒకదాన్ని బిగ్గరగా చదవమన్నారు.

భగవంతుడు తన శత్రువులను ఉన్నతస్థితిలో వుంచి ప్రోత్సహిస్తాడు.

తన వారనుకున్న స్నేహితులను కఠినంగా శిక్షిస్తాడు.

ఇలా ఎందుకు, ఏమిటీ అని ప్రశ్నించే హక్కు మీ ఎవరికీ లేదు.!

God says that I prosper My enemies and butcher My friend! And No one has the right to speak against it or question why it is so !

**ఇదీ హాఫీజు ఉవాచ.**

బాబా ఇంకా ఇలా అన్నారు.

మీలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక రోజున ఏదో ఒక విధంగా బాధలనుభవిస్తారు.

ఐతే ఆ బాధ కాస్త నయమయ్యాక, పూర్తి ఉపశమనం కలిగాక అంతా ఒక కలగా మరచిపోతారు.

ఆ బాధలుకానీ, కష్టాలుగానీ ఇంకా మీతోనే వున్నాయనుకుంటారా? అని బాబా ప్రశ్నించారు.

మీరు మంచి నిద్రలో పొందిన కలలా వాటన్నింటినీ క్రమేణా మరచిపోతారు.

నేను ఎంతోకాలంగా అనేక బాధలు అనుభవిస్తూ, ఆ బాధల అనుభవంలోనే ఆనందం పొందుతున్నానన్నారు. అనంతమైన బాధలు – కష్టాలు అనుభవంతో క్రమేపీ లభించే ఆనందం పరమానందమవుతుంది.

నా ప్రేమికులు ఎవరైనా కష్టాల్లో అనేక రుగ్మతలతో బాధలు అనుభవిస్తుంటే వారు నేను అనుభవించే బాధల్లో పాలుపంచుకున్నవారవుతారని, బాబా పేర్కొన్నారు.

ఆ తర్వాత ప్లీడర్‌తో వచ్చిన బృంద సభ్యులతో మాట్లాడుతూ, మీలో ఒకరు ప్లీడర్‌కు సహాయంగా ఇక్కడ ఉండమన్నారు. అందులో ఓ ఇద్దరు తాముంటామని ముందుకొచ్చారు. బాబా వారిద్దరినీ వద్దని అన్నారు.

కిషోర్ మేస్త్రీ తానుంటానన్నాడు.

ఉద్యోగానికి ఎన్నిరోజులు సెలవు తీసుకున్నావని బాబా అతడిని అడిగారు.

ఇన్ని రోజులు అని లేదు బాబా అని అంటూ, తనకి సెలవంటూ ఏమీలేదని అన్నాడు. సెలవు కావాలని నా యజమానిని అడిగితే, మర్నాడు ఉద్యోగానికి రాకపోతే, ఇక ఉద్యోగానికే రానవసరం లేదని మా బాస్ అన్నాడు.

కాబట్టి, బాబా పిలుపు అందుకున్నాక ఉద్యోగాన్ని వదులుకోవడానికే సిద్ధపడి వచ్చానని బాబాతో వినయంగా చెప్పాడు.

బాబా కిషోర్ మేస్త్రిని వెంటనే ముంబాయికి వెళ్ళి సలక్షణంగా ఉద్యోగం చేసుకోమన్నారు.

తాను చెప్పినట్టు నడుచుకోమన్నారు. ఆ దరిమిలా ఆ బృందంలోని మరో బాబా ప్రేమికుడు షాపూర్ పరేఖ్‌ను ఫ్లీడర్‌కు తోడుగా వుండమన్నారు. మిగిలిన వారందరినీ ముంబాయికి తిరిగి వెళ్ళిపొమ్మనమని ఆదేశించారు.

ఆ తర్వాత మెహెరాబాద్‌లో ఫ్లీడర్ వున్న గదికి బాబా పలుమార్లు వెళ్ళారు. అతని నుదిటిపై ముద్దాడారు. అతని శరీరాన్ని స్పృశించారు.

ఇదిఇలా వుండగా,

ఒకరోజున ఫ్లీడర్ ఎంతో బాధతో

'బాబా నీవిచ్చిన వాగ్దానాన్ని నిలుపుకో,

లేదంటే నీవు భగవంతుడినని చెప్పుకోవడమే మానుకో అని గద్దించాడు.

'Keep your promise or stop telling yourself God!'

ఇందుకు బాబా ఎంతో ప్రేమతో.....

'I will fulfill my promise before you drop the body. Don't worry' అని బాబా అన్నారు.

ఫ్లీడర్ పరిస్థితి చేయిదాటి పోతున్నట్లుంది. ఉన్నట్లుండి ఫ్లీడర్ బాబా పేరును గట్టిగా ఉచ్చరిస్తున్నాడు.

అక్టోబరు 21న మెహెరాబాద్‌లో వుంటున్న పాద్రీకి బాబా కబురు పంపారు. మెహెరాబాద్‌కు ఫ్లీడర్‌ను అక్టోబరు 24న పంపుతున్నాను. అతని కోసం ఒక గొయ్యి త్రవ్వి వుంచమని బాబా పాద్రీకి కబురు పంపారు.

అక్టోబరు 23న మెహెరాబాద్ నుండి పాద్రీని, డాంకిన్‌లను మెహెరాజాద్‌కి బాబా పిలిపించి, ఫ్లీడర్ విషయమై వారికి నేరుగా కొన్ని సూచనలు చేశారు.

ఆ మర్నాడు ఫ్లీడర్‌ను మెహెరాబాద్‌కు తీసుకెళ్ళేందుకై అంబులెన్సు వచ్చింది.

ఫ్లీడర్ ఆ వ్యానులో వెళ్ళే ముందర కూడా బాబాతో

'Carry out your word, Baba'

బాబా నీ మాట నిలబెట్టుకో అని మరలా ఫ్లీడర్ బాబాను వేడుకున్నాడు.

బాబా ఫ్లీడర్ చేతిని తన చేతిలోకి తీసుకుని, వాగ్దానం చేస్తున్నానన్నారు. నీ దేహం వదిలేలోగా నేనిచ్చిన మాట నిలుపుకుంటానని బాబా అన్నారు.

మెహెరాబాద్‌కు వెళ్ళు.

నీకు నా ఆశీస్సులు లభిస్తాయి.

నీవు దేహం వదిలేలోగా, నేనెవరో, నా దివ్యావతారం నీవు దర్శించుకుంటావని బాబా అన్నారు.

"Before you give up your body, I will carry out my word.

Go to Meherabad when you will receive my great.





Before leaving the body, you win hare a glimpse of me as I truly AM".

బాబా ఫ్లీడర్ ముఖాన్ని ప్రేమతో నిమిరారు. బుగ్గలపై ముద్దాడారు. తలపైనా, నుదిటిమీద – అలా ఫ్లీడర్ శరీరాన్నంతా బాబా తన దివ్య హస్తాలతో పూర్తిగా స్పృశించి, ఆశీస్సులు అందించారు.

ఫ్లీడర్‌ను అంబులెన్స్‌వైపు తీసుకెళుతుంటే, బాబా అలా తదేకంగా ఫ్లీడర్‌ను చూస్తూ నిల్చున్నారు.

నాకిప్పుడు ఎలాంటి బాధ, నెప్పులు లేవు బాబా.

మెహెరాబాద్‌లో హాయిగా నిద్రపోయేలా చూడు – బాబా అని ఫ్లీడర్ వేడుకున్నాడు.

చాలా త్వరలో నీవు నాలో ఐక్యమయ్యేలా నీ దేహం మెహెరాబాద్‌లోని మట్టితో కలిసిపోయేలా చూస్తానని బాబా అన్నారు.

ఫ్లీడర్ తన రెండు చేతులూ జోడించి బాబాకు నమస్కరించాడు.

అంబులెన్సు మెహెరాబాద్ వైపు ముందుకుసాగింది.

ఫ్లీడర్ మెహెరాబాద్‌కు చేరాక డా॥ డాంకిన్ అనేక వైద్య సేవలు చేశాడు.

బాబా ఆదేశాల ప్రకారం ఫ్లీడర్‌ను ఒక చల్లని, చీకటిగా వున్న గదిలో పడుకోబెట్టారు.

అక్టోబరు 26, మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఫ్లీడర్ తనకు తోడుగా వుంటున్న షాపూర్‌ని బిగ్గరగా పిలిచి, తన గదిలో వున్న లాంతరు వెలుతురు కాంతి కాస్త తగ్గించమన్నాడు. ఇక్కడ ఎంతో కాంతివంతంగా వుందని ఫ్లీడర్ అన్నాడు.

ఇది మధ్యాహ్న సమయం. ఇక్కడ గదిలో లాంతరు లేదు అని షాపూర్ ఫ్లీడర్‌కు జవాబుగా అన్నాడు.

"There is a brilliant light on! It is too bright!" అని ఫ్లీడర్ ఫిర్యాదు చేశాడు. షాపూర్ ఫ్లీడర్‌కు గుర్తుచేసేలా, బాబా ఏమన్నారు.

ఆ వెలుగు మరేదో కాదు. బాబా నీకు దర్శనమిస్తున్నారు.

బాబా దివ్యావతారాన్ని నీవు దర్శించుకుంటున్నావని షాపూర్ అన్నాడు.

'ఆ తర్వాత, I have lord Baba's darshan!'.

He has kept his promise!

Now stay near me until I breathe my last."

ఆ తర్వాత ఫ్లీడర్ బిగ్గరగా, నాకు బాబా దర్శనం లభించింది.

బాబా తన వాగ్దానం నిలుపుకున్నారు. ఇక నా ఊపిరి ఆగే వరకూ, నీవు నా ప్రక్కనే వుండవల్సిందని, ఫ్లీడర్ – షాపూర్‌తో అన్నాడు. నా శరీరం వదిలేశాక, ఇక్కడకు బాబా వచ్చినప్పుడు – ఆయనకు నా కృతజ్ఞతలు తెలియజేయి. బాబా కృప లభించిందని, నా లక్ష్యం చేరుకున్నానని బాబా వారికి చెప్పమని ఫ్లీడర్ షాపూర్‌తో అన్నాడు.

Tell him I am eternally grateful to Him.

నా జీవిత పర్యంతం బాబాకు కృతజ్ఞుడిగా వుంటానని చెప్పమని ప్లీడర్ అన్నాడు. ఆఖరి క్షణాల్లో అనంతమైన శాంతి, ఆనందం ప్లీడర్ అనుభవించాడు.

ఆ రోజు సాయంత్రం 6.45 నిముషాలకు ప్లీడర్ తుది శ్వాస వదిలాడు.

చాలా సంవత్సరాల క్రితం బాబా ప్లీడర్‌తో

– One whose soul is united with the over soul lives in the Sun.

Those who eternally lead the life of God live in the Suraj, the Divine Sun.

ప్లీడర్ అవతారుని కృపతో, దివ్యాశీస్సులతో, దివ్యావతారునిలో లీనమయ్యాడు.

ఆ మర్నాడు బాబా మెహెరాబాద్‌కు వచ్చాక మెహెరాబాద్‌లో ముందుగా తయ్యారుగా వుంచిన సమాధిలో ప్లీడర్ దేహాన్ని వుంచారు. బాబా ఆజ్ఞానుసారం కైకోబాద్ ప్రార్థనలు చదివాడు. ఆ తర్వాత ముందుగా బాబా ప్లీడర్ దేహంపై పూలు వుంచారు. ప్లీడర్ చాలా అదృష్టవంతుడు. మోక్షం లభించిందతనికని బాబా అక్కడున్న వారందరితో అన్నారు. అదేరోజు కిషోర్ మేస్త్రి ముంబాయికి వెళ్ళేందుకు అహ్మద్‌నగర్ రైల్వేస్టేషన్‌లో వుండగా, ఏరుచ్ ఒక లేఖ అతని చేతికి ఇచ్చాడు. ఆ లేఖను ముంబాయికి వెళ్ళి చదివి, అందులో రాసివున్నట్లు పాటించమని, బాబా ఆదేశాలుగా ఏరుచ్ కిషోర్‌కి చెప్పాడు. ఆ లేఖను ముంబాయిలో వున్న బాబా ప్రేమికులందరినీ ఆ లేఖలోని అంశాలను చదవమని బాబా కోరారు. అలా చదివిన తర్వాత తిరిగి తనకు తెలియజేయాలని ముంబాయిలో వున్న ఎంపిక చేసిన కొంతమంది బాబా ప్రేమికులను బాబా ఆదేశించారు. వారందరితో ప్లీడర్ మెహెరాజాద్‌లో, మెహెరాబాద్‌లో వున్నప్పటి విషయాలు, ముఖ్యంగా ప్లీడర్ శరీరం వదిలే ముందు అన్న మాటలు, మెహెరాబాద్‌కు బాబావారి పర్యటన విషయాలు క్షుణ్ణంగా అందరికీ తెలియజేయమని సూచించారు. దీంతో ముంబాయిలోని బాబా ప్రేమికులందరి మనస్సులు తేలికపడ్డాయి. బాబా ప్లీడర్‌కిచ్చిన వాగ్దానం – అవతారుని కృప అతనిలో ఐక్యం–మోక్ష ప్రాప్తి చెందిన ప్లీడర్ ధన్యుడు. ❀

## మెహెర్‌బాబా పాఠకులకు ప్రత్యేకం

వచ్చే నెల 2011 డిశంబరు సంచిక నుండి బాబా ప్రేమికుడు, కృష్ణనాయర్ చెప్పిన అనేక యదార్థ విషయాలు ధారావాహికంగా ప్రచురించనున్నాం. ఒళ్ళు గగుర్పొడిచే విశేషాలతో కూడిన నాయర్ గురించి ప్రతి ఒక్కరూ చదివి తీరాలి. 1983 ప్రాంతంలో కృష్ణ నాయర్ మెహెరాబాద్‌లోని డి–హాస్టలులో కొంతకాలం ఉన్నాడు. ప్రస్తుతం మెహెరాబాద్‌లో ఉంటున్న బాబా ప్రేమికులు శ్రీ అన్నా ఖండాలే శ్రీ నాయర్‌తో మాట్లాడి అనేక విషయాలను సేకరించి టియర్స్ ఆఫ్ జాయ్ అనే చిన్ని పుస్తకాన్ని ఇంగ్లీషులో ప్రచురించారు. ఈ పుస్తకంలోని అంశాలనే తెలుగులో స్వేచ్ఛానువాదంలో వచ్చే నెల సంచిక నుండి అందించనున్నాం. దయచేసి పరిశీలించండి... ....





### అత్యంత అరుదైన చారిత్రకం

# కొత్వాల్ సాబ్



శ్రీ వెంకట్రామిరెడ్డి గొప్ప మానవతావాది, గొప్ప జాతీయ వాదిగా, సంఘ సేవాభిలాషిగా, సంఘ సంస్కర్తగా, విద్యావేత్తగా గణుతికెక్కాడు. హైదరాబాద్‌లోని రెడ్డి హాస్టల్, రెడ్డి మహిళా కళాశాల వారి పేరు మీదనే నెలకొల్పారు. ఆయన మెహెర్‌బాబాకు సహాధ్యాయని, అంతేవాసి అని ఏరుచ్ రాతల వల్ల నేడు తెలుస్తోంది.

మన దేశానికి స్వాతంత్రం రాకముందు హైదరాబాద్ రాష్ట్రం నిజాం ప్రభువుల పాలనలో వుండేది. ఆనాటి నిజాం ప్రభువు రాజాస్థానంలో రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి గారు రాష్ట్ర పోలీసు కమీషనర్‌గా పనిచేశారు. పోలీసు కమీషనర్‌ను కొత్వాల్ అని స్థానికులు ఉర్దూలో పిలుస్తారు. నిజాంల పాలనలో కొత్వాల్‌గా పనిచేసిన మొదటి హిందు అధికారి శ్రీ రెడ్డి. అలాగే ఆనాటి నిజాం, తన జన్మదినోత్సవంనాడు 1921లో 'రాజబహద్దూర్' అని శ్రీ రెడ్డికి బిరుదు ప్రదానం చేశారు. 1931లో బ్రిటీష్ ప్రభుత్వం ఆర్డర్ ఆఫ్‌ది బ్రిటీష్ ఎంపైర్ (ఒ.బి.ఇ) అనే బిరుదు శ్రీ రెడ్డికి ప్రదానం చేసింది.

ఇంతకీ ఈ రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి గారు మెహెర్‌బాబా చిన్ననాటి మిత్రుడు. అదెలా తెలిసి వచ్చిందో ఈ వ్యాసాన్ని ఆసాంతం చదవండి. మీకే అంతా అర్థమవుతుంది.

❀ ❀ ❀

1941 – 1946 మధ్య కాలంలో మెహెర్‌బాబా మస్తుల అన్వేషణలో భాగంగా మన దేశంలో ఆసేతు హిమాచలం సుమారు 75,000 కి.మీ. పైగా పర్యటించారు. సుమారు 20 వేల మందికి పైగా భగవదన్వేషకులైన మస్తులతో సాంగత్యం చేశారు.

ఆ రోజుల్లో మన దేశానికి స్వాతంత్ర్యం రాలేదు. బ్రిటీషువారి పాలనలో – పరాధీనపు రోజులవి. సమాజంలో తరచు ఎక్కడ చూసినా అలజడులు, ఆందోళనలు జరుగుతుండేవి. స్వాతంత్ర్య సమర పోరాట ఉద్యమాలు ఉండేవి.

పోలీసుల పహారా – గస్తీ అధికంగా ఉంటుంది.

మరి అలాంటి సమయంలో బాబాతో మా మస్తుల యాత్ర ఎలా వుండేదో ఊహించండని బాబా ప్రేమికుడు, మండలి సభ్యుడైన సో. ఏరుచ్, పాశ్చాత్య బాబా ప్రేమికుడైన డాన్-ఇ-స్టీవెన్స్‌కి కిచ్చిన ఒక ఇంటర్వ్యూలో సవివరంగా వివరించారు.

ఆ వివరాలు దయచేసి పరిశీలించండి. ఇకపై ఆయన మాటల్లోనే!!

మస్తుల అన్వేషణ సమయంలో ముఖ్యంగా మేం బాబాను ఎక్కడయినా ఒక సాధారణ ప్రదేశంలో కూర్చోబెట్టి మేం మస్తుల కోసం వెళ్ళేవాళ్ళం. అలాంటి సమయంలో మా గురించి, మా వేషధారణ గురించి పెద్దగా పట్టించుకునేవారం కాదనే చెప్పాలి. మా దుస్తులు దుమ్ము కొట్టుకుపోయి, బాగా మాసిపోయి వుండేవి. ముఖాన గడ్డం నిలువెత్తునన్నట్లు బాగా పెరిగి వుండేది. చూడ్డానికి అసహ్యంగా, ఓ రౌడీ షీటర్‌లా వుండేవారమని చెప్పొచ్చు. శుభ్రంగా గడ్డం గీసుకుని, మంచి బట్టలు వేసుకోవడానికి ఆనాడు మాకు తగిన టైం ఉండేది కాదు. చాలా హడావిడిగా వుండేవాళ్ళం. దానికి సాయంగా మేం చాలా దృఢంగా, బలిష్టంగా, ఆరోగ్యంగా వుండేవాళ్ళం. దానివల్ల పోలీసులకు మేమోదో గూండాలు మాదిరిగానో లేదా మరేదో సంఘవిద్రోహక శక్తుల మాదిరిగా భావించేలా వుండేవాళ్ళం.

అందుకని మేం బాబా భక్తులమని చెప్పుకునే మాదిరిగా ఐడెంటిటీ కార్డులు, పరిచయ పత్రాలు స్థానిక పెద్దలు, తెలిసినవాళ్ళ నుండి తీసుకునేవాళ్ళం. ముఖ్యంగా మాకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా బాబా ప్రేమికులు జాల్ కేరేవాలా చాలా సహాయం చేశారు. జాల్ కేరేవాలా ఆ రోజుల్లో బ్రిటీషు ఇండియా ప్రభుత్వంలో ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్‌గా పనిచేసేవారు. ఆయన మంజూరు చేసిన ఐడెంటీ కార్డులు మా పర్యటన సమయంలో బాగా ఉపయోగపడేవి.

అలాగే, సరోష్ ఇరానీ అని బాబా ప్రేమికుడు అహ్మద్‌నగర్ మేయర్‌గా వుండేవారు. ఆయన సహాయం వల్ల కూడా మా పర్యటనలు సాఫీగా జరిగేవి.

ఆ ఐడెంటిటీ కార్డులు వుండటం వల్ల మా ప్రయాణాల్లో ఎలాంటి ఇబ్బందులు పోలీసులతో దాదాపు తలెత్తేవికావు.

నవజీవన పర్యటన సమయంలో కూడా ఈ మాదిరి ఏర్పాట్లతోనే మా పర్యటన కొనసాగించాం.

ఐతే , మెహెర్‌బాబాతో కలిసి 1947 ప్రాంతంలో హైదరాబాద్‌లో పర్యటించేందుకై వచ్చాం.

ఈ ప్రాంతాన్ని ఆనాడు అసఫ్ జాహీ రాజులైన నిజాం ప్రభువుల పాలనలో హైదరాబాద్ రాష్ట్రం వుండింది.

అప్పటికింకా భారత స్వాతంత్ర్యం, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు జరగలేదు.

ఆ మేరకు ఆందోళనలు ఉధృతంగా జరుగుతున్న రోజులవి.





పోలీసుల గస్తీ ముమ్మరంగా వుంది.

మాకు ఈ ప్రాంతం క్రొత్తది కదా!

పోలీసుల విచారణ, అరెస్టులాంటివి జరిగితే మాకయితే ఫరవాలేదు కానీ, అవతారునికి ఎలాంటి ఇబ్బంది కల్గించకూడదని హైదరాబాద్‌లో పర్యటనలో ఉపకరించేలా ఐడెంటిటీ కార్డులు తీసుకోవాలని నిర్ణయించుకుని, స్థానిక పోలీస్ కమీషనర్‌ని కలిసే ప్రయత్నం చేశాను.

పోలీసు శాఖకు పోలీసు కమీషనర్ పెద్ద అధికారి. కాబట్టి ఆయన్ని కలిసి, స్థానికంగా మా పర్యటనల్లో పోలీసులతో ఎలాంటి ఇబ్బంది ఎదురుకాకుండా వుండేలా, మాకు ఐడీ కార్డులు ఇవ్వాలని ఓరోజున ఆయన ఆఫీసుకు వెళ్ళాను.

ఆయన నన్ను చూడగానే - ఏం కావాలి? అని అడిగాడు.

నేను చెప్పాను కదా - మేం ముంబాయి నుంచి వస్తున్నాం.

మేం పర్యాటకులం అని చెప్పాను.

ఐతే ఏం కావాలని మళ్ళీ అడిగాడాయన.

మాకో సహాయం కావాలన్నాను. మాతోపాటు మా పెద్దన్నగారొకరున్నారు.

ఆయన మా ప్రయాణంలో తారసపడిన పేద, బీద వారికి, అవసరమైన వారికి, తనకు తోచిన రీతిన సహాయం చేస్తుంటారు.

ఆయనది అదోరకమైన పద్ధతి అన్నాను.

ఐతే ఏంకావాలి అని మరలా అన్నాడాయన.

మేం నగరంలో, చుట్టు ప్రక్కల ఎక్కడైనా ప్రయాణించేటప్పుడు మమ్మల్ని పోలీసులు అనుమానించి వేధించకుండా ఉండేలా తమరు ఏదైనా ఏర్పాట్లు, ఐడెంటిటీ కార్డులు మంజూరు చేయాలని కోరాను.

గత రెండ్రోజులుగా స్థానిక పోలీసులు మమ్మల్ని అనుమానించి ఏదో విచారణ పేరిట ఇబ్బంది పెడుతూనే వున్నారని చెప్పాను. కాబట్టి మిమ్మల్ని సంప్రదించి తగిన సహాయం పోందాలని వచ్చానని, స్పష్టంగా నా రాక గురించి వివరించాను. వీలైతే, మీ పరిధిలోగల అన్ని పోలీసు స్టేషన్‌ల వారిని 'మేం ఫలానా వాళ్ళం' అని చెప్పి ముందుగా సమాచారం పంపగల్గితే మాకు ఎలాంటి వేధింపులు ఉండవని నా భావనని నేను చెప్పుకొచ్చాను.

ఇంతకీ నీవెవరు? అని ఆయన నన్ను ప్రశ్నించాడు.

నీ పెద్దన్నగారెవరు? అని మళ్ళీ ఆయనే అడిగాడు.

మా పెద్దన్నగారు ఏదో ఆధ్యాత్మిక కార్యక్రమం చేసుకుంటుంటారు.

ఆయన తన గురించి ఎక్కడా చెప్పరాదన్నది ఆయనగారి ఆదేశం. కానీ, మీరు పోలీసుశాఖ అధిపతి. అంతే కాకుండా నేను మీ సహాయంకోసం వచ్చినవాడిని కాబట్టి, నేను మా అన్నగారి గురించి మీకు చెబితే ఆయన ఏమీ అడ్డుచెప్పరన్న ఉద్దేశ్యంతో

చెబుతున్నానంటూ... ఆయన్ని అందరూ మెహెర్‌బాబా అని పిలుస్తారని చెప్పాను.

ఆయన ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ఉన్నారా? అని కొత్వాల్‌సాబ్ (పోలీస్ కమీషనర్) మళ్ళీ అడిగాడు.

అవును సార్ – ఆయన హైదరాబాద్‌లోనే ఉన్నారని చెప్పాను.

పోలీస్ కమీషనర్ తన దగ్గర పనిచేసే ఒక అసిస్టెంట్‌ని పిల్చి, నేను మా ఇంటికి వెళుతున్నాను. నాతోపాటు వీరిని (నన్ను) కూడా తీసుకెళ్తున్నాను. త్వరలో తిరిగి వచ్చేస్తానని పురమాయించి, తన కారులో నన్ను వాళ్ళింటికి తీసుకెళ్ళాడు.

నేను ఆశ్చర్యపడుతున్న మరుక్షణంలో ఏం జరుగుతుందానన్న ఆత్రుతకూడా నాలో వుంది. అలా తనింటికి తీసుకెళ్ళిన పోలీసు ఆఫీసరు నన్ను తన ముందర గదిలో కూర్చోబెట్టి ఆయన లోపలికెళ్ళి ఐదు నిముషాల తర్వాత ఒక ఫోటో నొకదాన్ని తీసుకొని నా దగ్గరకు వచ్చాడు.

ఈ ఫోటోలో వున్నది ఎవరో తెలుసా? అని ఆయన నన్ను అడిగాడు.

ఆ ఫోటోలో ఏముందనుకున్నారు?

చెప్తా వినండి!!

చిన్నతనంలో, అంటే బాబా పూనేలోని స్థానిక స్కూల్లో చదువుకునే రోజుల్లో, స్కూలు క్రికెట్ జట్టుతో తీసిన చిత్రమిది.

ఆ క్రికెట్ జట్టులో గెలిచిన వారికి ట్రోఫీ మెడల్ అందజేస్తున్న దృశ్యం కనిపించింది.

ఆ జట్టులో మెహెర్‌బాబాతోపాటు కొత్వాల్‌సాబ్ కూడా వున్నారు?

మెహెర్‌బాబా నా చిన్ననాటి మిత్రుడు.

పూనే స్కూల్‌లో కలిసి చదువుకున్నాం.

అతనేనా మెహెర్‌బాబా అని, ఆ ఫోటోలో బాబాను చూపిస్తూ, ఆయన మళ్ళీ నన్నడిగాడాయన.

అవును ఆయనే **M.S. IRANI**గా స్కూల్లో ప్రతీతి అన్నాను.

**M.S. IRANI...Meher Baba** గా ప్రఖ్యాతి అని పోలీసు కమీషనర్‌కు కూడా బాగా తెలుసు అని ఏరుచ్ డాన్‌తో చెప్పాడు.

ఆ పోలీసు కమీషనర్ పేరు నాకింకా బాగా గుర్తుంది.

కమీషనర్ రెడ్డిగా ఆయన హైదరాబాద్ రాష్ట్రంలో ప్రఖ్యాతి.

ఆ తర్వాత బాబా గురించి మరిన్ని విషయాలు ఆయన నన్ను అడిగి తెలుసుకున్నాడు.

మేం ఎక్కడ బస చేశాం.

ఎక్కడికి వెళ్తున్నాం.

ఎలా వున్నాం ఇతరత్రా అనేక కుశల ప్రశ్నలు అడిగాడు.





నన్ను చూసినందుకు తన చిన్ననాటి స్నేహితుడిని చూసినంతగా ఆయన సంబరపడ్డాడు.

ఆయన కాఫీ – టీ లాంటివి నాకిచ్చాడోలేదో బాగా గుర్తుకు లేవుకానీ, తనతోపాటు నన్ను తిరిగి ఆఫీసుకు తీసుకెళ్ళి మా పోలీసుల వల్ల మీకెలాంటి ఇబ్బంది ఇకపై వుండదని హామీ ఇచ్చాడు. మా పోలీసులు ఎవరూ బాబావారు చేపట్టబోయే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అడ్డు తగలరని నన్ను బాబాతో చెప్పమన్నాడు కొత్వాల్ సాబ్.

హైదరాబాద్ రాష్ట్రంలోని పోలీస్ స్టేషన్లన్నింటికీ, చిన్న చిన్న చెక్ పోస్టులకి కూడా మా పర్యటన గురించి తెలియజేసేలా ముందుగా ఒక సర్క్యులర్ పంపి ఎంతగానో సహాయంచేశాడాయన.

ఆ సర్క్యులర్ కాపీ నకలు మాకిచ్చారు.

ఆ దరిమిలా హైదరాబాద్ రాష్ట్రంలో మా పర్యటన ప్రశాంతంగా కొనసాగిందని డాన్ కిచ్చిన ఇంటర్వ్యూలో ఏరుచ్ తెలియజేశాడు.

ఐతే, ముగింపుగా ఏరుచ్ ఒక చక్కని మాట చెప్పాడు.

అదేమంటే, మేం ఎప్పుడైనా, ఎక్కడైనా ఉన్నతోద్యోగులతోనో లేదా మరెవరైనా సాధు సజ్జన, సద్గురువుల దగ్గరకు వెళ్ళినా మేం దేనికీ భయపడకుండా, నిశ్చింతగా మాకు కావల్సినదాన్ని వారినుండి అడిగి తెలుసుకునేందుకు ప్రయత్నించేవాళ్ళం.

మాకు తెలుసు, మేమందరం ఈ రాజ్యాన్నంతా పాలించే చక్రవర్తి తాలుకా మనుష్యులుగా భావించే వాళ్ళం.

ఆయన కృప వల్లనే వీరంతా ఉన్నత పదవుల్లో వున్నారనీ మేం భావించేవాళ్ళం.

**We are only approaching some who serves our Master and who has been appointed by Him.**

అదే మా గట్టి విశ్వాసం, నమ్మకం అని ఏరుచ్ తన మాటలు ముగించాడు.

**Tales from the New Life with Meher Baba. Narrated by Eruch, Mehera, Mani and Mehru. Page 112 to 116.**

# గౌరు గోపాల్‌రెడ్డి గారి కుమార్తె కీర్తి వివాహం

శ్రీమతి గౌరు నాగలక్ష్మి, గోపాల్‌రెడ్డి గారి ప్రథమ పుత్రిక చి.కుం.సౌ. కీర్తి వివాహం చి. విజయ్‌వర్ధన రెడ్డి తో శ్రీ వాసవీ కళ్యాణ మండపం, ప్రొద్దుటూరులో 27.11.2011 ఆదివారం, ఉ. 9.10 నిముషాలకు జరుపుతున్నట్లు బాబా ప్రేమికులందరూ తప్పక హాజరుకావాలని ఆహ్వానం పంపారు. కాగా, 26.11.2011 సా.5 నుండి 9 వరకూ మెహెర్‌బాబా సహవాస్ నిర్వహిస్తున్నట్లు శ్రీ గోపాల్‌రెడ్డి తెలిపారు.

# జూబ్లీ బాబా సెంటర్ రజతోత్సవ వేడుకలు







**ఆవిష్కరించారు**

శ్రీ బి. రామ క్రిష్ణయ్య అనువాద గ్రంథం – ఉత్తమోత్తమ జీవనం, శ్రీమతి శివనాగేశ్వరీ ప్రసాద్ రచించిన మెహెర్‌ప్రభు హృదయాంజలి భజనగీతాలు, శ్రీ సూర్యం గానం చేసిన మెహెర్ గీతావళి సీడీలు ఈ వేడుకలలో జాల్ దస్తూర్, శ్రీధర్ కేల్కర్, డాలీ దస్తూర్, ఆవిష్కరించారు.

శ్రీ తోట నాగేశ్వరావు సమయపాలన, కార్యక్రమ సమన్వయ కర్తగా, వ్యాఖ్యాతగా వ్యవహరించారు.





## అంగరంగ వైభవంగా

జూబ్లీ బాబా సెంటర్ రజతోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా 2011 నవంబరు 13న ముగిశాయి. మెహెరాబాద్ నుండి శ్రీకాకుళం దాకా – తెలుగునాట గల అన్ని బాబా సెంటర్ల నుండి బాబా భక్తులు – ప్రేమికులు అనేక మంది హాజరయ్యారు. వయస్సురీత్యా పెద్దవారు ఎందరో తమ ఆరోగ్యాన్ని లెక్కచేయక ఆనందంగా విచ్చేశారు. నవంబరు 13, ఆదివారం ఉదయం 7.00 నుండి రాత్రి 8.00 గంటల వరకు అనేక విశేష కార్యక్రమాలతో, బాబా నామధున్‌తో జూబ్లీ ప్రాంగణం మారుమ్రోగింది.

ప్రేమావతారుడైన ప్రియతమ బాబా విచ్చేసిన ప్రతివారికీ, రాలేక పోయినా మనసంతా జూబ్లీ కార్యక్రమాలపైనే వుంచిన ప్రేమికులందరికీ బాబా ప్రేమాశీస్సులు అందించారని చెప్పాలి. ఎంతోకాలంగా జూబ్లీ బాబా సెంటర్‌తో అనుబంధంగలవారు, మరి ఇతర బాబా ప్రేమికులు తమ ఆరోగ్య కారణాల వల్ల హాజరు కాలేదు.

కార్యక్రమాలను ఆసాంతం రక్తికట్టించేలా నిర్వాహకులు శ్రీ ఎం.వి.ఆర్.కె. బాలాజీ, శ్రీ రాజేంద్ర మెహెర్ వారి టీం సభ్యులందరూ విశేష కృషిచేశారు. బాబా కార్యక్రమాలను సెంటర్ ప్రాంగణం బయట కూర్చుని కూడా వీక్షించేలా సిసి టీవీల ఏర్పాట్లు చేశారు. మెహెరాబాద్ నుండి జాల్ దస్తూర్, ఆయన భార్య డాలీ దస్తూర్, శ్రీధర్ కేల్కర్, వార్డ్ పార్ప్ విచ్చేశారు. వార్డు పార్పు భగవద్వచనంపై చేసిన విశేష ప్రసంగం ఆలోచింపజేసేదిగా వుంది. ఆసక్తికరంగా, అర్థవంతంగా వుంది. జూబ్లీ సెంటర్ 25 ఏళ్ళ యాత్రా కథనంలో సెంటర్ నిర్మాణంలో తోడ్పడిన ప్రతి ఒక్కరినీ పేరుపేరునా స్మరించుకున్నారు. నాటి నుండీ నేటిదాకా, గత 25 ఏళ్ళుగా బాబా సెంటర్ కాపలాదారుడిగా చిరునవ్వుతో తన నౌకరీని బాబా సేవగా భావించిన బహదూర్ దంపతులకు రూ. 25 వేల రూపాయల నగదు బహుమానం అందించారు. ఇది హర్షణీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

గోపీ బృందం భజనలు, గోపీ – వార్డ్ పార్ప్‌ల జుగల్‌బందీ భజనలు చక్కగా వున్నాయి. రాంచందర్, వెంకట్, సంగం నాయుడు అవతారుని 'నవజీవనం'పై బుర్రకథ గానం చేశారు. కాగా, **విశ్వవిభుని వెండి పండుగ** అంశంగా మెహెర్‌బాబా జీవిత చరిత్రను 20 మంది బాలికలు నృత్యరూపక ప్రదర్శన వెండిపండుగ వేడుకలకే హైలైట్ అని బాబా ప్రేమికులందరూ చిన్నారులందర్నీ అభినందించారు. సాయంత్రంపూట కార్యక్రమాల కోసం జూబ్లీ సెంటర్‌లో ఒక ఆరుబయలు సభా వేదికను క్రొత్తగా నిర్మించారు. జూబ్లీ వెండి పండుగను పసిడి వేడుకల దాకా గుర్తుంచుకునేలా కృషి చేసిన నిర్వాహకులు శ్రీయుతులు రాజేంద్ర మెహెర్, నోరి మెహెర్‌చంద్, సుబ్బారావు, బాలాజీ, గిరిధర్, ఫణి, విశ్వనాథ్ ఇలా ఒకరేమి అందరూ పేరు పేరునా అభినందనీయులే!! ❋

## గోపాలపురంలో బాబా సెంటర్ నిర్మాణానికై శంఖుస్థాపన

పశ్చిమ గోదావరి జిల్లాలోని గోపాలపురం బాబా సెంటర్ భవన నిర్మాణానికై నవంబరు 5వ తేదీన శంఖుస్థాపన జరిగినట్లు డాక్టర్ విజయసారధి ఒక లేఖలో తెలిపారు. ఈ విషయంలో స్థానిక బాబా ప్రేమికులు పలువురు విశేష కృషి చేశారని, 2012 ఫిబ్రవరి 26నాటికి సెంటర్ నిర్మాణం పూర్తిచేసుకుని ప్రారంభించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు కేంద్ర అధ్యక్షులు శ్రీ రమణయ్య, కార్యదర్శి శ్రీ మాణిక్యాలరావు, శ్రీ గంగాధరరావు తదితరులు తెలిపారు.

మెహెర్‌బాబా తన ద్వితీయ ఆంధ్రా పర్యటనలో ఈ ప్రాంతాన్ని 1954 ఫిబ్రవరి26న సందర్శించినట్లు డా. విజయసారధి తెలిపారు.

## మందమర్రిలో సత్సంగ్

కరీంనగర్ జిల్లా మందమర్రిలో శ్రీ పి. నర్సింగరావు గారి స్వగృంలో బాబావారి సత్సంగ్ నిర్వహించినట్లు బాబా ప్రేమికులు శ్రీ ఎన్. కిషన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి శ్రీ ఎమ్. జనార్ధనరావు (మంచిర్యాల) శ్రీ పండుగ రమణ, రామోహనరావు, ధమ్మయ్య, భాస్కర్‌రావు, పి. గంగారెడ్డి, టి. రాజేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

## శ్రీనిబాబా కుమార్తె వివాహం

గౌరీ శ్రీనిబాబు, చెన్నై (09841195273) గారి కుమార్తె చి॥ల॥సౌ॥ మెహెరాంజలి వివాహము చి॥ సంతోష్ కుమార్ తో సూర్య కళామందిరం, కాకినాడలో 01.12.2011 గురువారం రోజున రాత్రి గం॥ 9:11 ని॥లకు జరుపుతున్నట్లు బాబా ప్రేమికులందరూ తప్పక హాజరుకావాలని కోరుతున్నారు.

## ధర్మాడి నారాయణమూర్తి బాబాలో ఐక్యం.

అమలాపురం సెంటర్ బాబా ప్రేమికులు ధర్మాడి నారాయణ మూర్తి (70) 26.10.2011 బాబాలో ఐక్యమయ్యారు.

ఈ సందర్భంగా బాబా సత్సంగ్ కార్యక్రమం 9-11-2011 అమలాపురంలో ఏర్పాటుచేసినట్లు స్థానిక బాబా ప్రేమికులు ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ బాణేశ్వరరావు, కె.జ్ఞానేశ్వరరావు బాబా సందేశాలపై ప్రసంగిస్తారని వారు అన్నారు.





# అమరతిథి - ఆంధ్రా గెస్టుహౌస్

43వ అమరతిథికి విచ్చేసే బాబా ప్రేమికుల సౌకర్యార్థం ఆంధ్రా గెస్టుహౌసులో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు కార్యదర్శి శ్రీ వై.ఎస్. రావు ఒక ప్రకటనలో తెలిపారు.

అతిథి గృహం బస ఏర్పాటులో వయస్సు రీత్యా వృద్ధులకు, జీవిత సభ్యులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడమౌతుందని, శ్రీ రావు అన్నారు. అతిథి గృహంలో బస ఏర్పాట్లు కోరువారు తమ వివరాలు 2011 డిసెంబరు 31 లోగా ఆంధ్రా రెస్టుహౌస్‌కు అందేలాగా పంపవలెనని కార్యదర్శి కోరుతున్నారు. **<u>అదనంగా 40 మంచాలు:</u>** అతిథి గృహంలోని భోజనశాల పై భాగాన నిర్మించిన మొదటి అంతస్థులోని విశాలమైన గదిలో 40 మంచాలు ఏర్పాటుచేయడానికి వీలుంది. తద్వారా క్రింద పడుకోలేని అనారోగ్యంతో బాధపడేవారికి తగిన మంచం,పరుపు ఏర్పాటుచేసే అవకాశం వుంది. ఇందుకోసం సుమారు ఒక లక్ష రూపాయలు ఖర్చుకాగలదని అంచనా. ఈ విషయమై బాబా ప్రేమికులు ఒక్కొక్కరు రు. 1000/- చొప్పున కనీసం 100 మంది విరాళాలుగా అందజేసి మంచాలు కొనుగోలులో సహాయమందించాలని, కార్యదర్శి కోరారు.

**<u>రెండవ అంతస్తులో 6 కాటేజీలు:</u>**

అతిథి గృహం రెండవ అంతస్తులో ఆరు కాటేజీలు ఒక్కొక్కటి రూ. 3.5 లక్షల వ్యయంతో నిర్మించాలని ప్రతిపాదించడమైంది. వీటిలో మూడు కాటేజీలు ఇప్పటికే రిజర్వు అయినాయని, కాగా మరో ముగ్గరికి మాత్రం ఇంకా అవకాశం వుందని, ఈ విషయమై ఆసక్తిగలవారు తమ నిర్ణయాన్ని తక్షణం తెలియజేయాలని శ్రీ రావు కోరారు. **మరిన్ని వివరాలకు శ్రీ వై.ఎస్. రావు 09848111671 / 09011751910 లకు సంప్రదించగలరు. ఆన్‌లైన్‌లో విరాళములు పంపుటకు SBI, VRDE, ARAMGOAM BRANCH, A/C NO. 31057241962, IFS NO. 001071** కు పంపగలరు.

## పత్రిక రాకపోతే..,

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 నెలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. ఐతే మీ అడ్రస్‌కు పోస్టులో పత్రిక 25 వ తేదీ తర్వాత కూడా రాకపోతే ఒకటి రెండు రోజులు వేచి చూసి మరో పత్రిక కాపీ కోసం **శ్రీ యన్. మహేశ్వర్‌రావు 040- 27964050, 9441218841, శ్రీ కె.యస్.ఓంప్రకాశ్- ఫోన్- 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు. **ప్రతి నెలా 20వ తేదీ కల్లా** www.srimeherbaba.com **సందర్శించగలరు. మీ వార్షిక చందా సక్రమంగా చెల్లించగలరు.** ❀



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

ఆరతి పట్టి కళ్ళకి అద్దుకొంటున్నారు.

సెప్టెంబరు 13 నుంచి బాబావారు 'టీ' మానేశారు.

ఒకవేళ 'టీ' తీసుకొన్నా పాలతో టీ వద్దు నాకు అన్నారు.

అంటే కషాయం లాగ వుండే టీ త్రాగుతారా!

అయినా గరళకంఠుడికి ఈ కషాయం ఓ లెక్కా ఏమన్నానా?

రోజుకోసారి తీసుకొంటున్నారీ నల్లని టీ నీళ్ళని.

అప్పుడప్పుడు టీ వద్దని, వెలగపండు రసం త్రాగుతున్నారు.

ఇలా మొదలయిన సెప్టెంబరు 13వ తేదీ నాటి దీక్ష 43 రోజులపాటు సాగింది నిరాఘాటంగా.

**తేలు మంత్రం:**

రాత్రిళ్ళు బయటకు వెళ్ళాల్సి వస్తే, లాంతరు వెంట పట్టుకు వెళ్ళ మన్నది బాబావారి ఆజ్ఞ.

ప్రభువు మాట పెడచెవిని పెడితే ఏమవుతుందో మెహెర్జీకి తెలిసివచ్చింది.

ఓ రోజున ఏమయిందీ అంటే అర్ధరాత్రి కాలుముడుచుకోవాల్సివచ్చింది. ఆ తొందర్లో, బాబావారి ఆజ్ఞ గుర్తుకురాలేదు. గది దాటి బయటకు వచ్చాడు. ఈ అదునుకోసమే ఎదురుచూస్తున్నానన్నట్లు ఓ పెద్ద తేలు తన కసి అంతా రంగరించి అతగాడిపై వొరగబోసింది.

ఎంత గట్టిగా కుట్టిందీ అంటే, రాత్రి అంతా మూలుగుతూ జాగారం చేశాడు.

ఆవేళ ఎడ్కీకీ ఇటువంటి చేదు అనుభవమే ఎదురైంది.

గుస్తాద్‌గారి తమ్ముడు హోమి హాన్సోటియాకి తేలు మంత్రం వచ్చు.

ఎవరికి తేలు కుట్టినా నా దగ్గరకి రండి మంత్రం వేస్తాను.

చిటికెలో బాధ మాయమౌతుంది అనేవాడు.

కొంతమందికి మంత్రం పనిచేసేది.

కొంతమందికి పనిచేసేది కాదు.

అతగాడు మాత్రం నా మంత్రం అందరికీ పనిచేసింది అని ఘనంగా చెప్పుకునేవాడు.





మరి అంత ఘనకీర్తి వహించిన హోమి గారికి కూడా తేలు బాధ తప్ప లేదు.

ఓ రాత్రి, ఆయన్ని తేలు గారు నాజూకుగా ముద్దుపెట్టుకొన్నారు.

ఇది ఎంత ఘాటు ప్రేమో తెలీదు కానీ, తేలు ముద్దుతో హోమీ గారు తెల్లవార్లూ బాధతో మెలితిరిగి పోయారు. తేలు మంత్రం పనిచేయక పోతుందా అని మంత్రం చెప్పాడు.

అబ్బే! ఉపశమనం కలగలేదు.

మంత్రమహిమ ఏమయిందో అన్న అనుమానం కంటే, తేలు కాటు నెప్పి ఎక్కువయింది. బాధ భరించలేక గట్టిగా అరిచేశాడు. ఓ మెహెర్‌బాబా! ఓ మెహెర్‌బాబా అంటూ అంత బాధలోనూ బాబా నామస్మరణ చేశాడు. నెప్పి తగ్గినట్లు అనిపించలేదో, మరెందుకో కానీ మెహెర్‌బాబాని వదలిపెట్టి సాయినామ జపం మొదలుపెట్టాడు. ఓ సాయిబాబా, ఓ సాయిబాబా అంటూ నోరెత్తి పిలిచాడు. బాబాజాన్ గుర్తుకు వచ్చింది. 'అమ్మా' నా మొర నువ్వు అయినా వినవా తల్లీ! అంటూ బాబాజాన్‌ని ప్రార్థించాడు. ఇలానే మిగిలిన సద్గురువులని అంటే నారాయణ మహరాజ్, ఉపాసనీ మహరాజ్, తాజుద్దీన్ బాబాలని అర్థించాడు. మళ్ళీ మెహెర్‌బాబా గుర్తుకు వచ్చినట్లుంది. ఓ మెహెర్‌బాబా నా బాధ తీర్చటం లేదయ్యా నువ్వు అంటూ మనసారా వేడుకొన్నాడు.

కేకలతో సద్గురువుల స్తోత్రంతో హోమీకి నెప్పి తగ్గిందో లేదో కానీ, ఆశ్రమవాసులకి మాత్రం ఆ వేళ నిద్ర కరవైంది.

తెల్లవారాక హోమీ తన గోడు బాబాకి విన్నవించాడు.

రాత్రంతా బాధతో విలవిలలాడిపోయాను బాబా - బాబా అంటూ అరచి - అరచి నా గొంతు బొంగురు పోయింది కాని మీకు కనికరం కలగలేదు. నా దగ్గరకి రాలేదు మీరు అని మనసులో బాధ వెళ్ళగక్కాడు.

ఇది న్యాయమేనా మీకు అన్నట్లు మొహం పెట్టాడు.

బాబావారేమన్నారో తెలుసా? పాతకమహాశయా! ఏమన్నారంటే, నీ ప్రతి మాట నాకు వినిపించింది. కానీ నన్ను నువ్వు రానిస్తే కదా అన్నారు.

ఈ మాట వింటూనే హోమీ విస్తుపోయాడు.

అలా నేనేం చేసేను బాబా అన్నాడు.

అప్పుడు బాబావారు చెప్పారు.
పంచ సద్గురువులు అత్యంత అవసర సమావేశాలలో వున్నారట ఆ సమయంలో.

సాయిబాబా, హజరత్ బాబాజాన్, ఉపాసనీ మహారాజ్, నారాయణ మహారాజ్, తాజుద్దీన్ బాబా విశ్వ కార్యక్రమం గురించి చర్చిస్తున్నాను.
అప్పుడు నీ ఆర్తనాదం వినిపించింది.
నా ప్రేమికుడి దీనాలాపం విని వూరుకోగలనా.
నేను చేస్తున్న పని ఎంత ముఖ్యమైన పని అయినా, విశ్వకార్యక్రమాంశం అయినా సరే ప్రేమికుడి ఆర్తనాదం పట్టించుకోకుండా నేను వుండలేను. అందుకే సద్గురువులతో మాట్లాడుతున్నా సరే, లేచి నిలబడ్డాను. నీ దగ్గరకి వద్దామనుకొంటున్నాను. ఇంతలో నువ్వు సాయిబాబా – సాయిబాబా అంటూ సాయి ప్రభుని పిలిచావు.
నువ్వు సాయిని పిలుస్తున్నావు.
సరేలే ఆయనే సహాయపడతారు అనుకొని నేను కూర్చొండిపోయాను.
సాయిబాబా నీ దగ్గరకి బయలుదేరారు.
కానీ నువ్వు బాబాజాన్‌ని పేరు పెట్టి పిలిచావు. ఆ తల్లి నిన్ను చల్లగా చూస్తుందని సాయి కూర్చుండి పోయారు. నువ్వు బాబాజాన్‌ని పిలిచి వూరుకొన్నావా? వూరుకో లేదు. మిగిలిన ముగ్గురు సద్గురువులనీ స్మరించావు. సహాయం చేయమని అర్థించావు. ఇలా సద్గురువులు అందర్నీ పిలుస్తుంటే, వాళ్ళేమనుకొన్నారో తెలుసా? బహుశా హోమీకి ఏ ఒక్కరిపైనా గురిలేదు కామోసు ననుకొన్నారు. నువ్వేమో, నీ బాధలో ఎవరో ఒకరు రాకపోరా అని సద్గురువులందర్నీ స్మరించావు. పేరు పేరునా పిలిచావు. వీళ్ళలో ఎవరో ఒకరు నా కష్టం తీర్చకపోతారా అనుకొన్నావ్ నువ్వు.
మరి అలా కాకుండా ఎవరో ఒకరిపైన గురి వుంచి పిలిచి వుండాల్సింది.
అప్పుడు నీకు సహాయం లభించివుండేది.
జరిగింది ఇది.
మరి నన్నేమి చేయమంటావ్.
నీకు సహాయం చేయటానికి నేను సిద్ధంగా వున్నాను.
కానీ నీకే నాపై నమ్మకం లేకపోయింది.
ఏం చేస్తాం, అన్నారు బాబావారు, కాస్తంత నిష్టూరంగా, మరి కాస్తంత కటువుగా.
హోమీకి తన తప్పు తెలిసివచ్చింది.
చెంపలు వేసుకొన్నాడు. మళ్ళీ ఇలా చేయకూడదనుకొన్నాడు. మీరంటే నాకు ఎంతో నమ్మకం, గురి బాబా అన్నాడు.

'నాపైనే నీకు నమ్మకం వుంటే, నన్నే పిలిచేవాడివి నువ్వు.
అలా చేయలేదు కదా? అంటూ సుతిమెత్తగా చీవాట్లుపెట్టి బాబావారు ఓ ఆధ్యాత్మిక





మర్మం చెప్పారు.
ఎవరో ఒక గురువుగారి పాదాలనే గట్టిగా పట్టుకోవాలి.
అప్పుడే గమ్యం చేరతారు అన్నారు.
అలాకాని పక్షంలో దిక్కు లేక అల్లాడుతావని హెచ్చరించారు. సెప్టెంబరు నెలకి మెహెర్‌బాబా అవతార కాలంలో ఒక విశిష్టత వుంది. బాబావారి విశ్వ కార్యక్రమంలో తనకి తెలియకుండానే ప్రముఖ పాత్ర వహించిన ఆఘా ఆలీ కథ పుస్తకరూపంలోకి వచ్చిందీనెలలోనే. అది ఎలా జరిగిందీ అంటే...

మంజిల్ – ఇ – మీం రోజుల్లో రమ్జూ బాబావారి ప్రతిమాటనీ ఓ పుస్తకంలో గుర్తుగా వ్రాసుకునేవాడు. బొంబాయి నుండి మెహెరాబాద్‌కి మారాక, ఇలా వ్రాయుట మానేశాడు. ఇప్పుడు మళ్ళీ డైరీ వ్రాద్దామనిపించింది. టోకాలో రోజూ పిల్లలు బాబావారి పట్ల చూపిస్తున్న ప్రేమా, విధేయత, ముచ్చటేశాయి. ప్రపంచము కోసం చేస్తున్న నిరాహార, ఏకాంత దీక్షల వల్ల బాబావారి ఆరోగ్యం దెబ్బతింటుంటే, పిల్లలు కొట్టుకుపోతున్నారు. 'మీకేమి కావాలి' అని బాబావారే స్వయంగా అడిగితే, 'మా కేమికావాలి బాబా! నువ్వు ఇలా కష్టపడకూడదు. ఇదే మా కోర్కె' అంటున్నారు. కోర్కెలని జయించడం కోసం తపస్సుచేసే ఈనాటి ప్రపంచంలో, చిన్నారులు ఇలా మాకేమీ వద్దు అంటున్నారంటే వాళ్ళ పూర్వజన్మల మానసిక పరిపక్వత వల్ల వాళ్ళకీ సద్బుద్ధి సంప్రాప్తించి వుంది.

బాబావారి సంతృప్తి తప్ప, మాకేమీ వద్దు అంటున్నారంటే, వాళ్ళ సంస్కారాలు ఎంత గొప్పవో అనిపించింది రమ్జూకి. జగన్నాధుని సమక్షంలో ఓనమాలు నేర్చుకుంటున్నారీ పిల్లలు. బహుశా ఇందువల్లనే వీళ్ళలో పరిపక్వత త్వరగా వచ్చివుండవచ్చునుకున్నాడు. ఏది ఏమయినా, ఈ పిల్లలతో మాట్లాడాలి, వాళ్ళ కథ వినాలి, ఆ కథని నలుగురికీ చెప్పాలి. అలా చేస్తే ఎంతో బాగుంటుంది అని రమ్జూకి అనిపించింది. భక్తుని కోరిక త్రికాలవేదికి తెలియకపోతే కాదా! వెంటనే కబురువచ్చింది, ఆఘా ఆలీ కథ వ్రాయమని రాక్ సాహెబ్ బాబావారి ఆదేశం తెచ్చాడు. ఆలీ సాహసాలని నువ్వు గ్రంధస్తంచేయాలన్నది బాబావారి ఇచ్ఛ అని సాహెబ్ చెబుతుంటే, రమ్జూ మనస్సు ఆనందంతో వూగిపోయింది. ఇలా ఈ ప్రకారంగా 'రుద్ధ కంఠములు – రుధిర హృదయములు అన్న రమ్జూ రచనకి నాంది జరిగింది. చార్జీ డైరీలో అతనికి కావాల్సినంత భోగట్టా దొరికింది. ప్రేమాశ్రమం కథ చరిత్రకి దక్కింది.

ఇక్కడ టోకాలో ఆఘా ఆలీ కథ రచనకి శ్రీకారం అవుతుంటే, అక్కడ బొంబాయిలో ఆ కుర్రాడి పరిస్థితి దీనంగా వుంది. రోజు రోజుకీ అతనిలో నిరాశ, నిస్పృహ పెరుగుతున్నాయి. ప్రియతమ బాబావారి సమక్షానికి ఎప్పుడు చేరతానా, అసలు చేరగలనా అని కొట్టుకుపోతున్నాడు. తండ్రి చేసిన కట్టుదిట్టాల నుంచి తప్పించుకొని, రెక్కలు కట్టుకొని బాబావారి దగ్గర వాలాలని అనిపించిందోరోజు. అంతే ఎలా

బయటపడ్డాడోకానీ ఇంటి నుంచి చడీ చప్పుడు చేయకుండా జారుకొన్నాడు. ఎలాగోలా నగరం చేరాడు. అక్కడ అదృష్టం గట్టెక్కింది తండ్రి స్నేహితుడి కంటపడ్డాడు. ఇంకేముంది తండ్రికి టెలిగ్రామ్ వెళ్ళింది. కొడుకు నిర్వాకం విన్న తండ్రి అగ్గి గుగ్గల మయ్యాడు. హుటాహుటిన నగర్ వచ్చి కొడుకుని పట్టుకున్నాడు. ఎంతో దగ్గరపడ్డ టోకా దూరమయింది. ఎంతో దూరమైన బొంబాయి దగ్గరయింది. అఘూ ఆలీకి దు:ఖం ముంచుకువచ్చింది. హాజీ మహమ్మద్ హాయిగా వూపిరిపీల్చుకున్నాడు. లీలా మానుషిని అంతర్నాటకంలో ఏ పాత్ర ఎప్పుడు వస్తుందో, ఏ పాత్ర ఎప్పుడు నిష్క్రమిస్తుందో, మున్ముందు కథలో ఏ మలుపు వస్తుందో వూహించడం ఎవరితరం కాదు.

అఘూ ఆలీ తపన తనకేమీ తెలియనట్లు తనకేమీ పట్టనట్లున్న అవతారమూర్తి టోకాలో సెప్టెంబరు 12న పిల్లల్ని ముద్దాడారు. తమ అక్కున చేర్చుకున్నారు. ఐతే ఎందుకనో ఆలీ అక్బరుని దగ్గరకి తీసుకోలేదు. బాబాకి నేనేమి కానా అనుకున్నాడు. ఆ కుర్రాడికి భోరున ఏడుపు ముంచుకువచ్చింది. ఏడుపు ఆపులేకపోయాడు. ఏడుస్తూ అక్కడ నుంచి వెళ్ళబోతుంటే, బాబావారు సముదాయించారు. ఈ పని ముందేచేసి వుండవచ్చుగా నలుగురు పిల్లలతోపాటు వీడిని కూడా ముద్దాడి వుండవచ్చుకదా! ఈ ప్రశ్న ఆలా అక్బరుకి కాదు మీకూ, మాకు అందరికీ వస్తుంది. ఎందుకంటే ప్రతి విషయాన్ని అణా పైసల క్రింద లెక్కవేయటం, లాభనష్టాల ఆరా తీయటం మనకలవాటు. మనం ఈ ధోరణిని పరాత్పర పరబ్రహ్మ దగ్గరకి వెళ్ళినా వదలిపెట్టలేం. ఇదే మానవ నైజం. ఒకరకంగా చెప్పాలంటే ప్రియతముడైన పరాత్పరుని పట్ల మన 'ప్రేమ బీజం పడాలి. అది ఇంతై ఇంతింతై అన్నట్లు మహావృక్షం కావాలి' అలా జరగాలి అంటే ప్రియతముడు పట్టించుకోకూడదు. అప్పుడే నిరసన బాణం సూటిగా మనస్సుకి తగిలి, బాధపెడ్తుంది. ఆ బాధతో మనస్సు మెలికలు తిరుగుతుంటే ఎక్కడో లోతట్టున దాగివున్న ప్రేమ బయటపడుతుంది. వాహినిలా ప్రవహిస్తుంది. అప్పటివరకు పడ్డ బాధని మరచిపోయి, మనస్సు ఆనందంతో గెంతులువేస్తుంది. ఈ సంగతి ఆలీ అక్బరుకి తెలీదు. అది తెలియచెప్పడానికే బాబావారు వాడిని నిరాదరించినట్లు కన్పించారు.

బాబావారు ఒక పొడుపు కథ చెప్పారు. లోపల బోమాన్‌గారి భగభగమనే కొలిమి పైకి గంగా యమునల సంగమ స్థానం. మైనం, ఉక్కుతో యుద్ధం చేస్తున్న వైనం నిస్సహాయ స్థితిలో కూడా మొండి తనం ఎవరో చెప్పుకోండి అన్నారు. ఈ చిక్కుముడి విప్పడం మా వల్లకాదన్నారు అందరూ. బాబావారు ఎప్పటిలా చిరునవ్వు నవ్వేసి, తామే జవాబిచ్చారు. లోపల కొలిమిలా భగభగమంట, బయటని నదుల సంగమ స్థానంలోలా ప్రశాంతత, నిస్సహాయతలోనూ మొండితనం ఇవన్నీ మూర్తీభవించి ఎవరోకాదు మన ఆలీ అక్బరే అన్నారు. అక్బరు సిగ్గుతో తలవొంచుకున్నాడు. మనస్సులో మాత్రం ఆనందం పొంగిపోతుంది. నా దేవదేవుడికి నేనంటే ఎంతో ఇష్టం కదా అనుకున్నాడు.





భగవంతుని తొలి అవతారమైన జొరాస్టుని జన్మదినం ఈసారి సెప్టెంబరు 13కి వచ్చింది. ఎప్పటిలా పండగచేస్తారనుకొన్నవారికి నిరాశ ఎదురైంది. అసలా సంగతే తమకేమీ పట్టనట్లు, మెహెర్‌బాబావారు పిల్లలతో రోజూలా క్రికెట్ ఆడారు. రాత్రి నాటకం వేస్తుంటే వచ్చారు. అదొక హాస్యనాటిక. హాస్యప్రియులైన బాబావారికి నాటకం నచ్చింది. అందరితోపాటు సరదాగా నాటకం చూశారు.

కృష్ణాష్టమి నుంచి బాబావారి పొత్తికడుపులో నెప్పిగావుంది. చాలారోజులుగా ఉపవాస దీక్షలోవున్నారేమో, జన్మాష్టమి వేడుకలు బాబావారిని ఇబ్బంది పెట్టాయి. నిరాహారదీక్షతో పొట్ట కాళీగావుందని, కదిలితే పొట్టనొప్పివస్తుందనీ శిష్యులకి తెలీదు. అలనాటి శ్రీకృష్ణుడు ఇలనాడు మెహెర్‌బాబాగా మనమధ్యన వున్నాడు. సంతోషంతో వారు బాబాని ఎన్ని సార్లు పైకిఎత్తారో? పడవ కుర్చీలాంటి మంచం (గాడి) పై కూర్చోబెట్టి టోకాలో ఎన్నిసార్లు తిప్పారో? మంచాన్ని సరిగ్గా పట్టుకోకపోవటంతో బాబావారు జారి ముళ్ళపొదల్లోకి పడ్డ సంగతి పాఠకులకి గుర్తుందికదా. అప్పుడు వొళ్ళు నలిగిపోయింది. పొట్టనెప్పికి వొంటినెప్పి తోడయింది. జొరాస్టుని జన్మదినం వేడుక జరగకపోవటానికి ఇదొక కారణం అయివుండవచ్చు. కానీ హాస్యనాటిక బాబావారికి టానిక్‌లా పనిచేసింది.

సెప్టెంబరు 14వ తేదీన బాబావారి సమక్షానికి ఎప్పటిలా ఆశ్రమం పిల్లలు వచ్చారు. 'బాబా! మిమ్మల్ని లాగుడు రిక్షాలో కూర్చోబెట్టి త్రిప్పాలనుంది' అన్నారు. కడుపునొప్పి ఇంకా తగ్గలేదు, అయినాసరే పిల్లల కోసమని బాబావారు సరేనన్నారు. పిల్లలు వెంటనే రిక్షా లాక్కు వచ్చారు. బాబాని కూర్చోపెట్టి ఆశ్రమంతా తిప్పారు. ఆశ్రమంలో ఏమన్నా తారు రోడ్లున్నాయా ఏమిటి! గతుకుల రోడ్లపై రిక్షా లాగటం పిల్లలకి సరదాగా వుంది కానీ బాబావారి వళ్ళు హూనం అవుతోంది. గతుకుల్లో రిక్షా చక్రం పడ్డ ప్రతిసారీ, పొట్టనెప్పి ఎక్కువయింది. పిల్లల సంతోషంకోసం ప్రియతముడు నెప్పిని భరించారుకానీ ఈ రిక్షా యాత్ర పూర్తయ్యేసరికి గుక్కెడునీళ్ళు త్రాగటం కూడా కష్టమైంది. అందుకనే రాత్రి 9 గంటలకి ఆరతి అయ్యాక, ఎప్పటిలా హితవాక్యాలు చెప్పలేదు, ఆధ్యాత్మిక రహస్యాలు వివరించలేదు. పిల్లల్ని దూరంగా కూర్చోమన్నారు. తాము గాడిపైన జార్లబడి కాళ్ళు చాపుకొన్నారు.

బాబావారికి విశ్రాంతి అవసరమని వేరేచెప్పాలా? శ్రీవారి కళ్ళు మూతపడుతుంటే, అందరూ చడీ చప్పుడూ చేయకుండా వారి సన్నిధి నుంచి నిష్క్రమించారు. వాళ్ళూ నిద్రకి జారుకున్నారు.

మర్నాడు (15వ తేది) బాబావారు ఎందుకో విషణ్ణవదనులై కనిపించారు. బాబావారికి విశ్రాంతి అవసరం అనిపించింది చూసేవారికి. అయినా యిదేమీ పట్టని పిల్లలు బాబాని రోజల్లా వేధిస్తూనే వున్నారు. **సశేషం.**

# ఖోజాగూడా కొండపై బాబా సహవాస్



మెహెర్‌బాబా నవజీవనం – క్రొత్తజీవిత విధానాన్ని 1949 అక్టోబరు 16న, 20 మంది మండలి సభ్యులతో చేపట్టారన్న సంగతి బాబా ప్రేమికులందరకూ తెలుసు.

కాగా 1951 అక్టోబరు 15 నుండి 24 వరకు మెహెర్‌బాబా హైదరాబాద్‌లోని ఖోజాగూడా అనే ప్రాంతంలో చిన్న కొండపైన మనోనాశ్ కార్యక్రమాన్ని 10 రోజుల పాటు నిర్వహించారు.

'మనోనాశ్' కార్యక్రమం అంటే మనస్సు నశింపజేయడమని అర్థం చెప్పుకోవాలి. అవతారపురుషుడు, సాక్షాత్తు ఈ యుగావతారుడైన మెహెర్‌బాబా మనందరికోసం, మనందరిలో పరివర్తన ఆశిస్తూ, తాను 10 రోజులపాటు కఠిన ఏకాంతవాసంలో వుండి 'మనోనాశ్' కార్యక్రమాన్ని పాటించారు.

మెహెర్‌బాబా ఈ కార్యక్రమం ముగిశాక, కాలినడకన 1951 అక్టోబరు 24న మధ్యాహ్నం మెహెరాజాద్‌కు బయలుదేరారు. హైదరాబాద్ నుండి వయా ఔరంగాబాద్ – ఇమాంపూర్‌ల మీదుగా సుమారు నెల రోజుల తర్వాత బాబా మెహెరాజాద్‌కు చేరారు.

ఐతే, ఈ సందర్భాన్ని పురస్కరించుకుని 2011 అక్టోబరు 16న ఖోజాగూడా కొండపై ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల దాకా బాబావారి సహవాస్ కార్యక్రమం నిర్వహించారు. పలువురు బాబా ప్రేమికులు హాజరయ్యారు. ఖోజాగూడా ప్రాముఖ్యతను, మెహెర్‌బాబా నిర్వహించిన మనోనాశ్ కార్యక్రమం విశిష్టతలపై బాబా ప్రేమికులు – శీ బి. రామక్రిష్ణయ్య, శ్రీ మల్లికార్జునరావు తదితరులు ప్రసంగించారు.





# నరసరావుపేట

28.09.2011 నుండి 06.10.2011 వరకు దసరా నవరాత్రుల సందర్భమున ప్రతిరోజూ సెంటర్‌లో భజన, నామ, సంకీర్తనలు సాయంత్రం 6.30 నుండి రాత్రి 9.30 వరకు జరిగినవి. ప్రతిరోజు వందలకొలది భక్తులు – ప్రేమికులు బాబావారిని దర్శించుకున్నారు. ప్రతి నెలలో ఒకరోజున నిర్వహించే పేదలకు అన్నదాన కార్యక్రమం 24.09.2011న నిర్వహించినాము. **– వంకాయల అచ్యుతరావు**

# విశ్వనాధునికి వధువు

సీనియర్ డిజైన్ ఇంజినీర్, **BROADCOM, BANGALORE** పనిచేస్తున్న మెహెర్ కాశీ విశ్వనాద్ నేతికి తగిన వధువు కావలెనని వారి పెద్దలు ఒక ప్రకటనలో కోరారు.

**వరుని వివరాలు–**

**చదువు: M.Tech in Digital signal processing, IIT Madras, పుట్టిన తేది:** 16.06.1981, ఎత్తు: 5'.10", **రంగు:** ఎరుపు, **కులము:** ఆర్య వైశ్య, **గోత్రము: Budhunakula, Masantakula.** జేష్టా నక్షత్రం, 2వ పాదం, వృచ్ఛికం.

**అడ్రస్సు: BHEL Township, R.C. Puram, Hyderabad.**

**Cell: 94902 16154, 94409 20191.**

# కోరుకొండ సైనిక్ స్కూలు

16.10.2011 వ తారీఖున విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక్ స్కూలు ఆవరణలో అవతార్ మెహెర్‌బాబా విజయనగర కేంద్ర మాజీ అధ్యక్షులు శ్రీ నల్ల వెంకట నాయుడు గారి సంస్మరణ సహవాస్ కార్యక్రమం, శ్రీ నాయుడు గారి కుమారుడు శ్రీ మెహెర్ శ్రీను ఏర్పాటు చేశారు. బాబా ప్రేమికులు శ్రీ కె. వెంకటరావు, శ్రీ తోట నాగేశ్వరరావు, శ్రీ చాగంటి అఘోరపతి, శ్రీ సి. వై. చింతామణి, శ్రీ మోహన్‌రావు, శ్రీ రాజేశ్వరరావు, శ్రీ రమణమూర్తి తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు. అనకాపల్లికి చెందిన డా॥ వై. అప్పారావు ఆరోజున ఉచిత హోమియో వైద్యాన్ని పలువురికి అందించారు. **– కొల్లి రామారావు, విజయనగరం**

# చల్లపల్లి

06.10.2011 విజయదశమి నాడు మా సెంటరు అధ్యక్షులు శ్రీ చుందూరి నాగేశ్వరరావు గారి కుటుంబ సభ్యులచే బాబా సత్సంగ్ కార్యక్రమం ఘనంగా జరుపబడింది.

ఈ కార్యక్రమంలో శ్రీ యు. బాపిరాజు, జి.హెచ్. బాలసీతాదేవి, బి.హెచ్. కేశవరావు, కె. సత్యవతి, ఎం. దుర్గాప్రసాద్ తదితరులు బాబావారి సందేశాలపై ప్రసంగించారు.

16.10.2011 ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి 12.00 గంటల వరకు చుందూరి నాగేశ్వరరావుగారి రైస్ మిల్ వద్ద నూతనముగా నిర్మించ తలపెట్టిన గోడౌన్ శంకుస్థాపన కార్యక్రమం ఎలాంటి కర్మకాండలేకుండా బాబా నామస్మరణతో జరిగింది. ఈ కార్యక్రమానికి విజయవాడ సెంటరు అధ్యక్షులు శ్రీ డా॥ ఇ.ఎస్. ప్రభాకరరావు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భాస్కరరాజుగారి సంస్మరణార్థం బాబా సత్సంగ్ కార్యక్రమం నిర్వహించడమైనది.

**పి.వి. రమణారావు**

# విజయనగరం

అవతార్ మెహెర్‌బాబా విజయనగరం కేంద్రం 31వ వార్షికోత్సవము మరియు సహవాస్ కార్యక్రమం 23.10.2011 ఆదివారం జరిగింది.

స్థానిక సెంటర్ భవనంపై మొదటి అంతస్తు సుమారు 7 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మాణం పూర్తిచేయగా 22.10.2011 నాడు కేంద్ర అధ్యక్షులు శ్రీ చాగంటి అఘోరపతి ప్రారంభించారు. 23.10.2011 ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక బాబా సహవాస్ కార్యక్రమం నిర్వహించడమైంది. శ్రీ వడ్డాది గోపాలరావు సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు.

కాగా బాబా ప్రేమికులు సి.హెచ్. ఉషాదేవి (విశాఖ), మెహెర్ వెంకట్ (హైదరాబాదు)బాబా సందేశాలపై ప్రసంగించారు. కార్యక్రమాన్ని శ్రీ ఐ.వి. సన్యాసిరాజు (ముంబాయి) చక్కగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, హైదరాబాద్‌ల నుండి ప్రేమికులు సుమారు 450 మందికి పైగా పాల్గొన్నారు. బాబా నామం, హారతి, ప్రసాద వితరణతో ఈ కార్యక్రమము ముగిసింది.

**కొల్లి రామారావు**





# బాలగోపాల భాస్కరరాజు

మెహెర్‌బాబాను సాక్షాత్తూ ఈ యుగావతారునిగా నమ్మి, భజియించి, తరించిన గొప్ప ధన్యజీవి శ్రీ బాలగోపాల భాస్కరరాజు గారు.

18.10.2011 మ. 2.15 ని.ల ప్రాంతంలో ఆయన బాబాలో ఐక్యమయ్యారు. 2011 జనవరిలో అవతారుని అమరతిధికి శ్రీ భాస్కరరాజు సతీసమేతంగా మెహెరాబాద్‌కు వచ్చారు.

ఆంధ్రా గెస్ట్‌హౌస్‌లో బసచేశారు.

ఆనాడు జనవరి 31న అమరతిథి వేదికపై అవతారుని అమరతిథి వేడుకలకు హాజరైన బాబా ప్రేమికులందరినీ బాబా ట్రస్టు తరపున, శ్రీ భాస్కరరాజు ప్రేమపూర్వక స్వాగతం పలికారు.

ఈ విషయం ఎందుకు గుర్తుకుచేసుకోవల్సి వచ్చిందంటే ఆనాడు స్వాగతవచనాలు పలికే సందర్భంలో భాస్కరరాజు గారి గొంతు విన్నవారెవ్వరూ ఆయనకి తొమ్మిది పదుల వయస్సు దాటిందంటే ఎవరూ నమ్మలేరు. సుమారు అర్ధశతాబ్దం పైగా ఆయన బాబా సేవలో వున్నారు. బాబా సందేశాలు – ఆదేశాలను ఎన్నింటినో ఆయన నేరుగా బాబావారి నుండి అందుకున్నారు.

అవతార్ మెహెర్‌బాబా మౌనంలో వుండి యావత్తు మానవాళికోసం 1950 దశకంలో రాసిన భగవద్వచనం గ్రంధంలోని పలు అంశాలపై సాధికారికంగా, సహేతుకంగా చర్చించ గల దిట్ట భాస్కరరాజు. తెలుగునాట హైదరాబాద్‌తో పాటు, అనేక బాబా సెంటర్లలో భగవద్వచనంపై స్వయంగా గీచిన చార్టులు,బొమ్మలతో అనర్గళంగా ప్రసంగించే భాస్కరరాజు గారు బాబా ప్రేమికులలో మొదటి తరానికి చెందినవాడు.

ఆఖరిక్షణం వరకూ అవతారుని నామస్మరణలో, సేవలో గడిపిన భాస్కరరాజుగారు నేటితరం బాబా ప్రేమికులందరికీ ఆదర్శం కావాలి.

ఆయన మెహెర్‌బాబా పత్రికకు గొప్ప అభిమాని.

పోస్టులో పత్రిక రావడం రెండ్రోజులు ఆలస్యమయితే ఇన్‌లాడ్ లెటర్ కార్డు రాసేవారు. ఆయనిది చక్కని దస్తూరీ. సాధారణ లేఖలు కూడా చిత్రం చెక్కినట్లే రాసేవారు.

మెహెర్‌బాబా పత్రికకు గత సంవత్సరం దాకా అనేక వ్యాసాలు బాబావారి సందేశాలపై రాసి పంపారు.

ఆ మహనీయునికి ఓ నివాళిగా గతంలో ప్రచురించిన కొన్ని అంశాలను పున: ముద్రిస్తున్నాం.

దయచేసి పరిశీలించగలరు.

# బాబాతో భాస్కరరాజు

(శ్రీమతి లతా విష్ణురావు – మధురక్షణాలు గ్రంథం నుండి)



బాలగోపాల భాస్కరరాజు గారు, చిత్రకారుడు, నృత్యకారుడు, కవి, కళాకారుడే గాక అవతార పురుషుని చేత 'నా వాడు' అనిపించుకున్న అదృష్టవంతుడు. బాబా గారు తాడేపల్లిగూడెం వెళ్లినప్పుడు, వీరింటికి వెళ్లి, ఈయన భార్యతో "ఇతడు నీ భర్తేకాని, నీ వాడు కాదు, అతను నా మనిషి. నేను అతనిని నీకు అప్పగించి వెళ్తున్నాను. జాగ్రత్తగా చూసుకో" అన్న మాటలు, ఈయన అవతార పురుషుడైన మెహెర్‌బాబాకు ఎంత సన్నిహితుడో తెలియజేస్తాయి.

వారిని నేనొకసారి ఈ విధంగా ప్రశ్నించడం జరిగింది.

"మీరు వ్రాసిన **'ఆచార్యవరేణ్యుడే అవతార్ మెహెర్‌బాబా'** అనే పాటలో 'అతని సాన్నిధ్యంలో అర నిమిషమున్నావా? అవగాహనమగును నీకు ఆచార్య వరేణ్యుండని వున్నది. దాని గురించి మీ అనుభవమేమిటి? కాస్త వివరించి చెప్పండి."

దానికి వారిచ్చిన సమాధానం వారి మాటలలోనే వినండి.

మనం రాముడిని చూడలేదు. కృష్ణుడిని చూడలేదు. కాని ఈ యుగావతారుడైన మెహెర్‌బాబాను కళ్లారా చూసే అదృష్టం మనకి కల్గింది.

రాముడు, కృష్ణుడు ఈ విధమైన పనులు చేశారు, ఈ విధంగా ప్రవర్తించారు అని మనం చదివితే తెలుసుకుంటున్నాం. కానీ అవి అన్నీ కొంతమంది నమ్మవచ్చు. కొంతమంది నమ్మకపోవచ్చు, కానీ బాబా సమక్షంలో అవతారుడు చేసే పనులేమిటో, ఏ విధంగా ఉంటాయో, ఆయన ఏ విధంగా ప్రవర్తిస్తారో, కళ్లారా చూసి, గ్రహించి 'ఆయన సమక్షంలో ఎవ్వరైనా సరే ఒక్క క్షణకాలం, కనీసం అర నిమిషం ఉన్నా సరే, నేను చెప్పనవసరం లేకుండానే, వారే స్వయంగా ఆయన అవతారుడని గ్రహించగలరు అని వ్రాశాను.

ఆయన భౌతికం, ఆధ్యాత్మికం, పారమార్థికం అన్నీ కలిసిన సకల సంపూర్ణుడు.





ఆయన ఉన్నతోన్నతుడే అయినా, మన స్థాయికి దిగివచ్చి, మనతో కలిసి మెలిసి తిరిగారు. అవతారునిగా ఆధ్యాత్మిక విషయాలు చెప్పడమే కాదు, ప్రేమమూర్తిగా మన ఆరోగ్య విషయాలు అడిగి కనుక్కునేవారు. ఏ సహవాస్ కార్యక్రమంలోనైనా, ప్రేమమూర్తిగా మన ఆరోగ్య విషయాలు అడిగే మొదటి ప్రశ్న '.రాత్రి బాగా నిద్రపట్టిందా? అందరికీ ఆరోగ్యం బాగుందా? ఎవ్వరికైనా జలుబు చేసిందా? వెంటనే మందు డా॥ నీలు వద్ద తీసుకోండి అని చెప్తుతుండేవారు.

అదేవిధంగా మనం ఏవిధంగా ప్రవర్తించాలో, ఏ విధంగా పరిశుభ్రంగా ఉండాలో తెల్పేవారు.

ఒకసారి ఒకతను, అతని జుట్టు చింపిరి జుట్టులాగ ఉంది. గడ్డం చూస్తే, 3,4 రోజుల నుంచి చేసుకున్నట్లు లేదు. జీబురు గడ్డంతో చూడడానికి అసహ్యంగా ఉన్నాడు.

అతనివైపు చూసి బాబా "ఏమిటి? ఆ జుట్టు అలా ఉంది? ఆ జుట్టు ఏమిటి? ఆ గడ్డం ఏమిటి? నా గడ్డం చూడు ఎక్కడైనా తగులుతుందేమో. పెంచితే సన్యాసులలాగా పొడుగ్గా పెంచుకో, లేకపోతే, అందరిలాగా నున్నగా గడ్డం చేసుకో. చక్కగా, నీటుగా, పరిశుభ్రంగా,గౌరవంగా కనబడాలి. ఎక్కడికైనా వెళ్తే, నీవు వేరుగా కనబడకూడదు. నీ స్వరూప, స్వభావాలు అందరిలో కలిసిపోయేటట్లు ఉండాలి. నీ వేషధారణ, ఇతరులచేత హేళన చేయించుకునేదిగా ఉండకూడదు" అని చెప్పారు.

భగవంతుడు కదా ఈయన, అతని గడ్డం గురించి ఎందుకు పట్టించుకోవాలి అని మనం అనుకోవచ్చు.

కానీ. ఆయన అలా కాదు, ప్రతీ చిన్న విషయం కూడా ఆయన చూసేవారు.

శుభ్రత గురించి, నిద్ర గురించి, ఆరోగ్యం గురించి అన్నీ చూసేవారు.

అందుకే ఆయనను సకల సంపూర్ణుడు అనడం.

ఒకసారి గురుప్రసాద్‌లో బాబా దర్శనమిస్తున్నప్పుడు, లతా లిమాయ్ అనే అమ్మాయి వచ్చి, బాబాతో "బాబా! నేను సంగీతం పరీక్షలో తప్పాను" అని ఏడ్చింది.

అప్పుడు బాబా "ఇప్పుడేమైంది? ఇప్పుడు తప్పితే మళ్లీ పరీక్షకు కట్టు, ఫస్టుక్లాసులో పాసవుదువు గాని" అన్నారు. అవతార పురుషుని నోట 'చాలా బాగా పాడావు' అన్న మాటలు వస్తే, ఒకనాటికి ఆమె చాలా బాగా పాడి తీరుతుందని భావం.

కృష్ణావతారంలో కుబ్జ(త్రివక్ర) శ్రీ కృష్ణుని పాదాలపై బడినప్పుడు శ్రీకృష్ణుడు ఆమెను 'సుందరీ!' అని సంబోధిస్తాడు.

విన్నవారు ఇదేమిటీ ఈ కురూపిని ఈయన 'సుందరీ అంటాడేమిటి అనుకుంటారు. కానీ ఆమె నిజంగానే ఆయన నోటి వాక్కు వలన సౌందర్యవంతురాలైంది. అదేవిధంగా ఈ లతా లిమాయే కూడా మరుసటి సంవత్సరం సంగీత పరీక్షలో ఫస్టున పాసై,



సంగీతంలో గొప్ప విద్వాంసురాలై, ఆలిండియా రేడియో సంగీత విభాగానికి అధికారిణి కూడా అయింది. అవతారుని నోటి వెంట వచ్చిన పలుకేది ఎన్నటికీ వృధా కాదు.

బాబా గారి వద్ద, నాకు బాగా చనువుండేది.

అది కుమారునికి, తండ్రి వద్ద ఉండే చనువు.

ఆ చనువుతోనే నేను బాబా గారికి ఒకసారి ఇలా జాబు వ్రాశాను.

"బాబా! నాకు నీ గురించి, పూనాలో ఉండే తెలుగు వారికి తెలియజేయాలని ఉంది.

అందుచేత నేను, నా బృందంతోబాటు పూనా వచ్చి నీ గురించి బుర్రకథ చెప్పాలనుకుంటున్నాను. నాకు పూనా రావడం ఇదే ప్రథమం, కనుక మీరు నా బుర్రకథకు తగిన ఏర్పాట్లు చేస్తే, నేను వచ్చి కథ చెప్తాను" అని వ్రాసాను.

సరే అన్నట్లు జాబు వచ్చింది నాకు. అక్కడ, పూనాలో బాబా గారు ఘనంగా ఏర్పాట్లు చేశారు. పూనాలో తెలుగువారు ఉండే ప్రదేశాలన్నింటికి మారుమూలల ఉన్న స్థలాలకు కూడా తన ప్రేమికులను పంపి ఈ వార్త తెలియజేసే కార్డులు పంచి పెట్టించారు. మగవారు మగవారికి ఇవ్వగా, ఆడవారు గడప గడపకి వెళ్ళి, బొట్టు పెట్టి ఈ కార్డులు ఇచ్చేటట్లు చూశారు. నాలుగు రోడ్ల కూడలిలో పెద్ద పెద్ద పోస్టర్లు, మరాఠీ భాషలో వ్రాయించి పెట్టారు. గోఖలే హాలు అనే పెద్ద హాలును దీని నిమిత్తం ఏర్పాటు చేశారు. ఆ హాలుని సాధారణంగా ఎవ్వరికీ ఇవ్వరుట. బాబా అడగగానే ఇచ్చారు వారు. మండలి వారితో బాబా "ఆంధ్రా నుంచి నా వాళ్ళు వస్తున్నారు. వచ్చి, నేనెవరినో పూనాలో ఉండే తెలుగు వారికి తెలియజేస్తారు. అప్పుడు పూనాలో ఉన్న తెలుగువారంతా నన్ను దర్శించడానికి వస్తారు" అంటూ 'మీరు వెళ్ళి స్టేషనులో వారికి ఎదురువెళ్ళి, విడిది వగైరా ఏర్పాట్లు చూడండి' అని చెప్పారు.

మేము ఆ విధంగా సత్కారాలు అందుకుంటూ, విడిదిలో దిగి, స్నానపానాదులు ముగించుకుని, గురుప్రసాద్‌కు వెళ్ళాం.

బాబా అప్పటికే వచ్చి హాలులో కుర్చీలో కూర్చుని ఉన్నారు.

నేను వెళ్లి ఆయన దగ్గరగా, నేల మీద కూర్చుని, ఆయన వంకే తదేకంగా చూస్తున్నాను.

ఆ రోజు ప్రత్యేక అవకాశమట. వచ్చిన వారంతా ఆ రోజు బాబా పాదాలకు మొక్కవచ్చు అని చెప్పారట. ఆ సంగతి నాకు తెలియదు. నేను అలా బాబా వంకే చూస్తూ ఉంటే, బాబా గారు "అలా చూస్తావే, నా పాదాలకు మొక్కు" అన్నట్లు, ఉన్నట్లుండి, నా మెడ మీద చాచి ఒక దెబ్బ కొట్టారు.

ఆ దెబ్బ ఎంత గట్టిగా ఉందంటే, ఆ ఊపుకి నేను దబ్బున ముందుకు పడ్డా. ఆ





పడడములో నాఅంతట నేనుగా నా తల, ఆయన పాదాల మీద పడింది.

అక్కడ ఉన్నవారంతా నవ్వారు.

బాబాగారి సరసం కొద్దిగా మోటుగా అనిపించినా, అది చాలా మధురంగా అనిపించింది. ఆ క్షణం నేనెప్పటికీ మరువలేను.

ఆ తర్వాత నన్ను పిలిచి, "కథ ఎన్ని గంటలు చెపుతావు?" అని అడిగారు.

"నాలుగు గంటలు బాబా" అన్నా.

"వద్దు ఒకటిన్నర గంటలో ముగించు" అంటూ "చూడు! మీ ఆంధ్రా వాతావరణానికి, ఇక్కడి వాతావరణానికి చాలా తేడా ఉంది.

మీ ఆంధ్రులు వరి అన్నం తింటారు. సుష్టుగా అన్నం తిన్నావంటే మత్తు వస్తుంది. అప్పుడు కథ ఎలా చెప్పగలవు?" అని తన సహజమైన హాస్యధోరణి జోడిస్తూ, తండ్రిలాటి వాత్సల్యంతో నాకు సలహా ఇచ్చారు.

ఆ రోజు రాత్రి గోఖలే హాలులో బుర్రకథ చెప్పడం జరిగింది.

హాలంతా తెలుగు వారితో కిటకిటలాడింది.

మధ్యలో బాబా గారు దేశ్‌ముఖ్‌ని వెళ్లి, ఎలా జరుగుతుందో చూసి రమ్మనమని పంపారు. ఆయన బాబా వద్దకు వెళ్లి "చాలా బ్రహ్మాండంగా ఉంది. చీమ దూరే సందు లేదు. మర్నాడు బాబా గారు నన్ను పిలిచి, "ఫ్యాను లేకపోతే కథ చెప్పగలవా?" అని అడిగారు. '.చెప్పగలను బాబా " అన్నా.

మర్నాడు స్త్రీ మండలి వారు, పురుష మండలి వారు సమావేశమై ఉండగా బాబా ఎదుట కథ చెప్పే భాగ్యం నాకు సంక్రమించింది. సాక్షాత్తు పరమాత్ముని ఎదుట, ఆయన చరిత్రను గానం చేసే అవకాశం వచ్చిన నేను తన్మయత్వంతో కథ చెప్తున్నా. ఉపాసనీ మహారాజు ఉదంతం చెపుతుండగా బాబా నన్ను ఆపుచేసి, "నీ కథ వింటుంటే నాకు నా బాల్యం అంతా గుర్తుకు వస్తున్నది. ఉపాసనీ మహారాజు నాపై విసిరిన రాయి, నీవు చూపినంత చిన్నది కాదు. ఇంత పెద్దది" అంటూ చేతితో చూపారు. కథ అంతా ఆయిన తర్వాత బాబా చాలా సంతోషించి, మమ్ములనందరినీ ఆలింగనం చేసుకున్నారు. నా ఆనందం అవధులు దాటి పొంగి పొరలింది.

నా జీవితంలో మరువలేని మధురక్షణాలవి!

బాబా గారితో బాటు పశ్చాత్తాప ప్రార్థనలో పాల్గొనే అవకాశం నాకు నాలుగు సార్లు లభించింది.

ప్రార్థన చేసే ముందు బాబా గారు ముఖం చేతులు ఒక బేసినులో (ఆ రోజులలో వాష్ బేసిన్లు లేవు) సబ్బుతో శుభ్రంగా కడుక్కుని, మండలి వారు అందించిన తువ్వాలును అందుకుని, శుభ్రంగా తుడుచుకుని, కళ్లు కూడా తుడుచుకుని అందరితో బాటు నిలబడ్డారు.

బాబా తరఫున బాబా చేసినట్లు, మండలిలో ఒకరు ఈ ప్రార్థన చదువుతుండగా, పశ్చాత్తాప ప్రార్థన పూర్తయ్యేవరకు బాబా లెంపలు వాయించుకుంటూ ఉండేవారు. నెమ్మదిగా కాదు, ఫటఫటా వాయించుకునేవారు. ప్రార్థన అయిన తర్వాత మళ్లీ చేతులు కడుక్కునేవారు. దీని గురించి మణిజ ఇలా అన్నారు. "మనం మన జీవిత కాలమంతా పశ్చాత్తాప పడినా, మనం చేసిన తప్పులు క్షమింపబడవు. కానీ ఈ పశ్చాత్తాప ప్రార్థనలో బాబా స్వయంగా పాల్గొనడం వలన మనము మనకుగా చేసుకోలేనిది, ఆయన మన కొరకు చేసి, మన పాపాలు తగ్గేటట్లు చేశారు" అని చెప్పారు. వేరొక సందర్భంలో ప్రభుస్తుతి, పశ్చాత్తాప ప్రార్థన గురించి బాబా ఇలా అన్నారు. నేను దెబ్బతిని, నిలబడలేని స్థితిలో ఉండికూడా, ఈ ప్రార్థనలో పాల్గొంటున్నాను అంటే మన పాపాల భారం తగ్గించడానికై ప్రేమమూర్తి స్వయంగా ఈ ప్రార్థనలలో పాల్గొని, మనకు మేలు చేశారు.

అవతార పురుషుడుగానే గాక, మానవేత్తమునిగా, మానవులు నడుచుకోవలసిన కొన్ని రీతులు, క్రమశిక్షణ మనకు నేర్పారు బాబా. ఎక్కడికైనా పవిత్రమైన స్థలాలకు వెళ్ళినప్పుడు చెప్పులు విడిచి వెళ్లడం మర్యాద, గౌరవం. అదే విధంగా తన దర్శనానికి వచ్చేవారికి కూడా ఆ నియమం పాటింపజేసేవారు బాబా. ఒకసారి వారి సోదరి మణిజ, చిన్నపిల్లగా ఉన్నప్పుడు, బాబా వద్ద ఆమెకుండే చనువుతో చెప్పులతోనే బాబా కూర్చుని దర్శనము ఇస్తున్న గదిలోకి బాబా వద్దకు వచ్చింది. బాబా ఒక లెంపకాయ కొట్టి, "చూడు! అందరూ ఏవిధంగా చెప్పులు బైటపెట్టి వచ్చారో? నీవు చెప్పులతో వస్తావా? పో, పోయి తక్షణం చెప్పులు విడువు" అన్నారు.

ఆయన చెల్లెలైనా సరే, పసిబిడ్డలైనా సరే క్రమశిక్షణ పాటించాలని ఆయన ఆకాంక్ష.

అంతమాత్రం చేత ఆయన కర్కోటకంగా గాని, విచక్షణా రహితంగా గాని, అదే నియమంగా పాటించాలని ఎన్నడూ అనలేదు. దానికి నిదర్శనం ప్రాక్పశ్చిమ సమావేశంలో జరిగిన సంఘటన. బాబా దర్శనమిస్తుండగా వాన వచ్చింది. ఎవ్వరూ ఎక్కడికీ వెళ్లవద్దు, ఉన్నచోట ఉండండి' అన్నారు బాబా. బాబాను దర్శించేవారు క్యూలో ఉన్నారు. క్యూ చాలా పెద్దదిగా ఉంది. ఒక్కొక్కళ్లు జోళ్లు విప్పి, పక్కనపెట్టి దర్శనానికి వస్తున్నారు. ఆ విధంగా చేస్తుంటే చాలా ఆలస్యమైపోతున్నదని ఎవ్వరూ చెప్పులు విప్పిరానవసరం లేదు. చెప్పులతోనే రావచ్చు. అందరి మలినాలను కలుపుకునే మహాసాగరమును నేను. నా దగ్గర ఏ నిష్టలు, నియమాలు అవసరము లేదు. నేను మీ తండ్రి వంటి వాడినని చెప్పి మరోసారి ఆయన తాను ప్రేమ మహాసాగరుడని రుజువు చేశారు.

బాబా ఎప్పుడూ తన ప్రేమికులకు తన ప్రీతిపాత్రులైన బిడ్డలగానే చూసేవారు.





తండ్రి వద్ద తనయులు మెలిగినట్లే, యథేచ్ఛగా మేము తిరగగలిగే స్వేచ్ఛనిచ్చారు. ఆయన దర్శనం ఇస్తున్నప్పుడు, క్రింద కూర్చోలేక సతమతమవుతున్న వారిని చూసి, 'మీరు కాళ్ళు చాపి కూర్చోవచ్చు, మీకు సుఖంగా ఉన్న రీతిలో కూర్చోండి. నా దగ్గర ఏ నిష్టలూ పాటించనవసరంలేదు' అంటుండేవారు. తన ప్రేమికుల అవస్థ, ఆరోగ్యం, వారి సుఖం గమనించి, ప్రేమను కురిపించే గురువు ఎవ్వరుంటారు? ఒక్క మెహెర్‌బాబా తప్ప!

ఆ మెహెర్ స్మృతులు మధురానందాన్ని ఇస్తాయి. **ఆయనతో గడిపిన క్షణాలు, ఎన్నటికీ మరువలేని మధుర క్షణాలు.** ❋

# కొమరాడ సెంటర్ భవన శంఖుస్థాపన

**విజయనగరం జిల్లా కొమరాడ బాబా సెంటర్ భవన నిర్మాణానికి 2011** నవంబరు 5, శనివారం శంఖుస్థాపన చేయనున్నట్లు కార్యదర్శి అంబటి ఆదినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# పాలకొండ సెంటర్ 17వ వార్షికోత్సవం

అవతార్ మెహెర్‌బాబా పాలకొండ సెంటర్ 17వ వార్షికోత్సవం 2011 నవంబరు 13, ఆదివారం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ టి. మన్మథరావు, అధ్యక్షుల శ్రీ డి. సింహాచలం ఆహ్వానం పంపారు.

# న్యూ ఢిల్లీలో ప్రేమిక సహవాస్

న్యూ ఢిల్లీలో 2011 డిశంబరు 1, 2, 3 తేదీలలో బాబా ప్రేమిక సహవాస్ ఏర్పాటు చేసినట్లు ఆహ్వానం అందింది. 1952 డిశంబరు నెలలో అవతార్ మెహెర్‌బాబా ఢిల్లీలో తొలిసారిగా ప్రజాదర్శనం ఇచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా స్థానిక బాబా సెంటర్ ప్రేమికులు మూడురోజుల సహవాస్ నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి మనోజ్ సేథీ ఒక ప్రకటనలో తెలిపారు. విచ్చేసే ప్రేమికులందరికీ తగిన భోజన, వసతి ఏర్పాట్లు చేశామని బాబా ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొనవల్సిందిగా కార్యదర్శి కోరారు.

మరిన్ని వివరాల కోసం స్థానిక సెంటర్‌కు చెందిన బాబా ప్రేమికులు శ్రీ ఆర్ ఎన్ మల్‌హొత్రా(011-29230988), శ్రీ అరుణ్ దీక్షిత్ (98681 65262), శ్రీ మనోజ్ సేథ్ (011-43169000) సంప్రదించవల్సిందిగా కోరారు.

❋

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

మీ అన్నయ్య దగ్గరికి కాదు. మెహెర్ బాబా దగ్గరికి, మెహెర్ బాబా తనలో ఈ విశ్వం యావత్తు కలిగి వున్నాడు. ఆయన అందరకు గురువు. ఆయన ప్రతీ శిష్యునిలోను ఉన్నాడు, ఆయనే ఈ ప్రపంచం, దీనిపైనా, దీనిక్రింద ఉన్నదీ ఆయనే. ఆయన నాలోను అందరిలోను ఉన్నాడు. ఆయన ఋషులకు ఋషి, ఆయనే తాజుద్దీ బాబా, ఒక్క చూపులో ఆయన ఈ భారత ఖండం యావత్తూ చూస్తాడు.'

ఆశ్రమంలో దిగగానే ఈ సంగతులన్నీ యీరుచ్ బాబాతో చెప్పేడు. భోర్‌వాలా బాబాచే తను సరిగా గుర్తించబడ్డాడు గనుక బాబా అతనిని కలుసుకోనక్కరలేదని నిశ్చయించారు. అతనికి భోజనం పంపించి ఆ రాత్రి విశ్రమించిన తరువాత ఉదయాన్నే కావలసిన ఆహారంపెట్టి అతనిని పంపించి వెయ్యమని బాబా చెప్పారు. బాబాయొక్క ఉత్కృష్టత గురించి తెలిసిన స్వతంత్ర ఆధ్యాత్మిక సాక్షులు అప్పుడప్పుడు కలుస్తూఉంటారు. అనుకొనని స్థలాల్లో తటస్థపడుతూంటారు. బాబా భక్తులకు అటువంటి వారంటే ఆసక్తి గనుక వారినిగురించి సేకరించినదంతా వేరే ఒక చిన్న అధ్యాయంలో ఇస్తున్నాను.

ఆ విధంగా బాహ్యంగా బాబాను గుర్తించినటువంటి అభివృద్ధి చెందిన వారితో సాంగత్యం బాబా ఎల్లపుడు తప్పించుకుందామని చూడకపోయినా సాధారణంగా వారు ఆయన చేసేపనికి అవసరంలేదు గనుక వారిని ఆయన కలుసుకోకుండానే ఉంటారు. చట్టిబాబా, ఇంకా చాలామంది కొందరు బాబా గొప్పతనం గురించి ప్రశంసావాక్యాలు పలికేరు. అయినా అయనయొక్క ఉన్నత స్థితిని గుర్తించిన వారిలో ఎవరు ఆయనపనికి కావాలో ఎవరు అక్కరలేదో బాబాకి తప్ప ఇంకెవరికీ తెలియదు.

ఇంక ఈ అధ్యాయంలో ఆఖరున వర్ణింపవలసిన వాడు షా సాహెబ్. ఇతడు ప్రత్యేకంగా అంత యోగ్యత కలవాడు కాదు. ఎనిమిదోకరంమస్తు. కొంత భగవదున్మత్తుడు అని చెప్పాలి. బాబాయొక్క ఘనత అనుభవిస్తున్న వాడివలె అని చెప్పాలి. బాబాయొక్క ఘనత అనుభవిస్తున్నవాడివలె కనిపించేడు. ఆశ్రమం వదలి వెళ్ళమంటే ఇష్టపడలేదు. జనవరి ఆఖరున మస్తు ఆశ్రమం ఎత్తివేసినపుడు షా సాహెబ్‌ను పంపించి వేయకుండా ఉంచేసేరు. మే నెలాఖరులో బాబా ఆయన పరివారము సతారా వెడుతూంటే వారితో కూడా వెళ్ళేడు.

అతనికి బహుశా 35 ఏళ్ళుంటాయి. పొడుగ్గా బలంగా ఉంటాడు, కోలముఖం, సౌష్టవమైన శరీరం కలవాడు. లోతుగా బాదం గింజలల్లా కళ్ళు. తన మనస్సులోనో లేక ఈ లోకంలోనో ఏదో తనను కలవర పరుస్తున్నట్లు అతనిచూపులు ఆశ్చర్యపోతూన్నట్లుగా ఉంటాయి. తనలో తాను ఎంతో సణుగుకొంటూంటాడు. కారణం లేకుండానే





కొంచెంసేపటికి ఉన్నట్లుండి వింతగా నవ్వుతుంటాడు. ముఖ్యంగా ఇందుకే అతను జ్ఞాపకంవస్తాడు. అతని అసలుపేరు అబ్దుల్ సిద్ధిఖ్. కొద్దిమైళ్ళ దూరంలోవున్న పంచాగ్ని నుంచి మహాబలేశ్వర్‌కి అతను తీసికొనిరాబడినా మొదట అతను ఉత్తర హిందూస్తానమో లేక బహుశా ఆఫ్రికా దేశము నుంచోవచ్చినట్టు కనిపిస్తాడు.

అతని మాటలు అయోమయంగా ఉంటాయి. ఒకటి రెండుమాటలు మాత్రం స్పష్టంగా అంటాడుగాని మిగతాదంతా ఎవరికీ అర్థంకాని గొడవగా ఉంటుంది. నీవు ఎక్కడ పుట్టేవని అడిగితే ఏదోకొన్ని మాటలు గొణిగేడు.

అందులో ఆఫ్రికా అనీ సోమాలీలాండ్ అనీ వినిపించేయి. అందుచేత అతడెల్లాగోలాగు బొంబాయి చేరుకుని అక్కడినించి పంచాగ్నికి వచ్చివుండాలి. మహాబలేశ్వర్‌లో అతను ఉన్న మొదటి వారాల్లో ఆశ్రమంలో ఓమూల కూర్చొని పొగ త్రాగుతూనో లేకపోతే తన దుప్పటిలో కప్పడిపోయి తనలోతాను ఏదో అనుకుంటూ నవ్వుకుంటూ ఏదో అంతరంగ జీవితం అనుభవిస్తూన్నట్లుండేవాడు.

తరువాత ఆశ్రమ జీవితంలో కొంత ఆసక్తి చూపించేవాడు. మిగతావాళ్ళంతా వెళ్ళిపోయిన తరువాత తనపనులన్నీ తాను సమర్థతతో చక్కగా నెరవేర్చుకొనేవాడు. ఆశ్రమంలో ఎక్కడైనా సుఖంగా ఒక కుర్చీలో కూర్చొని ఉండటం అతనికి చాలా ఇష్టం. కాని ఎవరైనా మండలివాళ్ళు అక్కడికిరాగానే వెంటనే కుర్చీ వాళ్ళకోసం వదలి వెళ్ళేవాడు. పుస్తకాలు, వార్తాపత్రికలు పుచ్చుకొని పేజీలు తిరగేయటం అతనికిష్టం. ఒక పడక కుర్చీలో జేర్లబడి నోట్లో సిగరెట్టుపె ట్టుకుని 'ది బ్రిటిష్ జర్నల్ ఆఫ్ సర్జరీ'లో గాని 'ది టైమ్స్ ఆఫ్ ఇండియా'లో గాని మునిగివుండటం అప్పుడప్పుడూ చూడవచ్చు. ఆలీషాలాగే ఇతడు విపరీతంగా ధూమపానం చేసేవాడు. అతని బట్టలు శరీరము ఎక్కువగా పొగత్రాగేవాడి కంపు కొడుతుండేవి. ఇక్కడికి మహాబలేశ్వర్ ఆశ్రమం చరిత్ర అయ్యింది.

ఆశ్రమవాసులు కొంతమంది గురించే చెప్పడం అయిందిగాని పూర్తిగా ఆశ్రమంలో రోజూ జరిగే సంగతుల వివరాలన్నీ చెప్పనేలేదు. ఇతర ఆశ్రమవాసుల చరిత్రలు సంక్షిప్తంగా అనుబంధంలో ఇచ్చాము. పాఠకులు తెలిసికోవాలంటే అక్కడ చూసుకోవచ్చును.

సద్గురువు యొక్క చైతన్యమునకున్న ఆశ్రమవాసుల మనస్సులకు, వాళ్ళ ఆత్మలకు మధ్య అదృశ్యంగా జరిగిన ఆధ్యాత్మిక చర్చలను గురించి ఈ చరిత్రలో చెప్పడం జరుగలేదు. అదొక్కటే తీర్చలేనిలోటు. దానికి బాబా ఒక్కటేమాట చెప్పేవారు.

మస్తులతో సంబంధం అనేది వాళ్ళకి బాబాకి మధ్య జరిగే విషయం గనుక ఇతరులకక్కరలేదు.

దీనికి మనం కట్టుబడి ఉండవలసిందే. అందుచేత మంచుకొండ ఏవిధంగా అయితే ఏడువంతులు నీటిమట్టానికి అడుగున ఉండిపోయి ఒక్కవంతే సముద్రంలో పైన తేలుతూ కనిపిస్తూంటుందో అలాగే అసలు విషయాలు మనకు దృగ్గోచరంకావు.

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్‌వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.

మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,

అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.